ప్రజాశక్తి

బుధవారం 14 డిసెంబర్ 2022

8 పేజీలు

విశాఖపట్నం అనకాపల్లి

స్మార్ట్ సిటీలో పనుల సా..గదీత !

● ఆ 4 వార్డుల్లోనే రూ.1000 కోట్లతో 48 ప్రాజెక్టు పనులు

బీచ్ రోడ్డులోని స్మార్ట్ సిటీ పనుల ప్రాంతం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ఒక నిర్దిష్టమైన ఏరియాలో మాస్టర్ ప్లాన్ ద్వారా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిచ్చే 'స్మార్ట్ సిటీ' పనులు ఆ లక్ష్యాన్ని చేరుకోవడంలో సాగదీత కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. కేంద్రంలోని అర్బన్ డవలప్‌మెంట్ మంత్రిత్వ శాఖ ఎంపిక చేసిన సుమారు 97 నగరాల్లో విశాఖ ఉన్న సంగతి తెలిసిందే. 2016లో ఇక్కడ అధ్యయనం పూర్తయి రూ.1000 కోట్లతో ప్రాజెక్టు పనులు చేపట్టారు. మొత్తంగా 48 పనులను విశాఖ నగరంలోని 19 నుంచి 22 వార్డుల పరిధి (బీచ్ రోడ్డు)లో నిర్వహించేందుకు మాస్టర్ ప్లాన్ తయారు చేసి అమలు చేశారు. వీటిలో ఇప్పటికీ 8 పనులు పూర్తికాలేదు. నత్తనడకన సాగుతున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. స్మార్ట్ సిటీ పేరుతో నగరంలోని మురికివాడలు, అన్ని వార్డుల్లోనూ సమాంతర అభివృద్ధి జరగకుండా టూరిస్టులు తిరుగాడే బీచ్ ఏరియాలో ఉండే వార్డుల పరిధిలోనే ఈ ప్రాజెక్టును అమలు చేయడం నేటికీ విమర్శలకు గురౌతూనే ఉంది. పాలకవర్గం ఏర్పడ్డాక వచ్చిన 98 మంది కార్పొరేటర్లకు ఆయా ప్రాంతాల జనాభా, అవసరాల ప్రాతిపదికన నిధుల కేటాయింపు చేయడంలో ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లయినా సరే ఇంకా వైఫల్యం వెంటాడుతూనే ఉంది. స్మార్ట్ సిటీకి కేంద్రం రూ.500 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.500 కోట్లు వాటాగా నిర్ణయించి పనులు చేపట్టిన విషయం తెలిసిందే.

8 ప్రాజెక్టులు నత్తనడకలోనే..

స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు అమల్లోకి వచ్చి ఐదేళ్లు దాటిపోతున్నా ఎనిమిది ప్రాజెక్టులు ఇంకా నడుస్తున్నాయి. నగరంలోని ఊటగెడ్డ వద్దగల పార్కు అభివృద్ధికి రూ.3 కోట్లతో పనులు, రూ.20 కోట్లతో పైన తెలిపిన వార్డుల్లో సోలార్ స్ట్రీట్ లైట్ల ఏర్పాటు ప్రక్రియ ఇంకా సాగుతున్నాయి. 48 ప్రాజెక్టు పనుల్లో సిటీ కమాండ్ కంట్రోల్ ద్వారా రూ.140 కోట్లతో సిసి కెమెరాలు, ట్రాఫిక్ సిగ్నల్స్, స్మార్ట్ పోల్స్ వంటివి ఏర్పాటు చేశారు. వాటర్ సప్లయి ప్రాజెక్టు పనులు ఊటగెడ్డ ఏరియాలో సాగుతున్నాయి. 8 స్మార్ట్ సిటీ పెండింగ్ పనుల్లో 19 నుంచి 22 వార్డుల పరిధిలో రూ.55 కోట్లతో నిరంతర నీటి సరఫరా పనులు స్మార్ట్‌సిటీ ఏరియా బేస్డ్ డవలప్‌మెంట్ (ఎబిడి) పేర నడుస్తున్నాయి. ఆరు వేల ఇళ్లకు మిగతా 2లో..

పులి వేషాలతో ఆకట్టుకున్న కళాకారులు

కళలను భావితరాలకు అందించాలి

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి రోజా వార్త మెయిన్‌లో..

స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను అడ్డుకుంటాం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : స్టీల్‌ప్లాంట్‌ను నూటికి నూరు శాతం ప్రయివేటీకరణ చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లూ చేస్తోందని, ఈ చర్యలను కార్మికులు, ప్రజలతో కలిసి అడ్డుకుంటామని ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు మంగళవారానికి 621వ రోజుకు చేరాయి. దీక్షల్లో ఐఎఫ్‌టియు కార్యకర్తలు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు కోసం 22 వేల ఎకరాల భూములను మిగతా 2లో..

వికలాంగుల క్రికెట్ పోటీల్లో కర్ణాటక గెలుపు

▶ వార్త 3లో..

సందడిగా విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలు

▶ వార్తలు లోపలి పేజీల్లో..

ప్రభుత్వమే పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

▶ వార్త 8లో..

బయటపడ్డ బిజెపి ద్రోహం

◆ ప్రత్యేక హోదా సాధనకు పార్టీలన్నీ కలిసి ఉద్యమించాలి

◆ సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం

ప్రజాశక్తి - అనకాపల్లి

ఎపికి ప్రత్యేక హోదా ఇవ్వడం సాధ్యం కాదని పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంతో బిజెపి ప్రభుత్వ అసలు నైజం బయటపడిందని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం తెలిపారు. ప్రత్యేక హోదా సాధనకు రాష్ట్రంలోని అన్ని పార్టీలూ కలిసి ఉద్యమించాలని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రానికి బిజెపి చేస్తున్న ద్రోహం మరోసారి బయట పడిందన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టం నిబంధనలు అమలుచేసి నిధులు కేటాయించాల్సిన కేంద్ర ప్రభుత్వం అందుకు భిన్నంగా హోదా సాధ్యంకాదని పార్లమెంట్‌లో ప్రకటించి ఆంధ్రప్రదేశ్ ప్రజల పట్ల తనకున్న అక్కసును వెళ్లగక్కిందన్నారు.

పోలవరం ప్రాజెక్టు ఇప్పట్లో పూర్తికాదని చెప్పడంతో నిధులు ఇవ్వబోమని తేల్చిచెప్పినట్లయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోతే పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని లోకనాథం ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం పూర్తికాకపోతే ఉత్తరాంధ్ర ప్రజలకు సాగునీటిని అందించే ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి విఘాతం మిగతా 2లో..

ఫార్మాలో పోరాట విజయాలు

◆ కార్మికుల హక్కులపై సిఐటియు గళం

◆ పరవాడలో 18, 19 తేదీల్లో సంఘం జిల్లా మహాసభ

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

పరవాడ ఫార్మాలో ప్రమాదాలు జరిగినా, పర్యావరణ నిబంధనలు ఉల్లంఘించినా, కార్మికులకు కనీస వేతనాలు అమలుకాకపోయినా, ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు పరిహారం ఇవ్వకపోయినా మొట్టమొదటి స్పందించి కార్మికుల పక్షాన సిఐటియు నిలుస్తోంది. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా కార్మికుల కష్టాలు తీరడంలేదు. కనీస వేతనాలు అమలుజరిగేలా చూడ్డంలేదు. వలస కార్మికుల సమస్యలను పట్టించుకోవడంలేదు. కనీస వేతనాల అమలు నుంచి, ఏ ఫార్మా కంపెనీలో ప్రమాదం జరిగినా వెనువెంటనే వెళ్లి, కార్మికులకు మెరుగైన వైద్యసదుపాయాలు అందించేలా యాజమాన్యంపై ఒత్తిడి చేయడం, చనిపోయిన కార్మిక కుటుంబాలకు పరిహారం ఇప్పించేలా చేయడంలో సిఐటియు ప్రత్యేకత చాటుకుంది. ప్రమాదకర ప్రదేశాల్లో పెట్టి పనిచేయించుకొని లాభాలు గడించడం తప్ప, ప్రమాదాల్లో మృతి మిగతా 2లో..

కార్మికులకు రక్షణ కల్పించాలి

కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలి. పర్యావరణ ప్రమాణాలు పాటించాలి. భద్రతా చర్యలను బలోపేతం చేయాలి. నిర్వాసిత కుటుంబాలకు, స్థానిక యువతకు పరిశ్రమల్లో 75 శాతం ఉద్యోగాలు ఇవ్వాలి. పర్యావరణ, భద్రత ప్రమాణాలు పాటించని యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి.

గనిశెట్టి సత్యనారాయణ,
ఫార్మా సిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు

వివరాలు వెల్లడిస్తున్న సిపి శ్రీకాంత్

ఎటిఎం చోరీల కేసులో నిందితుల అరెస్టు

◆ రూ.6.91 లక్షలు స్వాధీనం

◆ విస్మయం గొలిపే వాస్తవాలు వెలుగులోకి..

▶ వార్త 2లో..

మొదటి పేజీ తరువాయి..

స్మార్ట్ సిటీలో పనుల సా..గదీత !

నీటి కుళాయి కనెక్షన్లను ఇచ్చే ప్రక్రియగా దీన్ని జివిఎంసి ఇంజినీరింగ్ విభాగ అధికారులు తాజాగా వెల్లడిస్తున్నారు. 2500 కిలోలీటర్ల సామర్థ్యంగల రిజర్వాయర్‌ను ఇక్కడ నిర్మిస్తున్నారు. సుమారు 50 కిలోమీటర్ల పొడవునా వాటర్ సప్లయి జరుగనుంది. విశాఖ నగర పరిధిలో రోజుకు 230 ఎంఎల్‌జిడి నీరు అవసరం కాగా ప్రస్తుతం 180 మేరకే నీటి లభ్యత ఉంది. ఏరియా బేస్డ్ డవలప్‌మెంట్‌లో భాగంగా అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ (యుజిడి) పనులు రూ.50 కోట్లతో అప్పుఘర్ వద్ద నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడ 25 ఎంఎల్‌డి నుంచి 38 ఎంఎల్‌డి కెపాసిటీ పెంచుతూ ఈ ఆధునీకరణ పనుల్లో భాగంగా పంపులను మార్చే ప్రక్రియ చేపడుతున్నారు. స్మార్ట్ సిటీలో భాగంగా రూ.22 కోట్లతో ఎంవిపిలోగల స్పోర్ట్స్ ఏరీనాలో మల్టీపర్పస్ కాంప్లెక్స్ నిర్మాణం జరిగింది. త్వరలో దీన్ని ప్రారంభించనున్నారు. ఇక్కడ ఆరు షటిల్ కోర్టులు, బాస్కెట్‌బాల్ ఆడేందుకు వీలుగా ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి.

ఫార్మాలో పోరాట విజయాలు

చెందిన కుటుంబాలకు పరిహారం ఇవ్వాలన్న ఆలోచన యాజమాన్యాలకు గతంలో వుండేదికాదు. ఇటువంటి పరిస్థితుల్లో సిఐటియు జోక్యం చేసుకొని ఫార్మా కంపెనీల్లో కార్మికులకు జరుగుతున్న ప్రతి అన్యాయంపైనా గళమెత్తడం ఆరంభించింది. ప్రమాదాల్లో మరణించిన కార్మిక కుటుంబాలకు రూ.30 లక్షల వరకు పరిహారం ఇప్పించగలిగింది. కనీస వేతనాలు, భద్రతా ప్రమాణాలు పాటించని కంపెనీల్లో అవి అమలు జరిగేలా పోరాడి సాధించింది. ఆ పోరాటాలతో అత్యధిక ఫార్మా పరిశ్రమల్లో కనీస వేతనాలు అమలవుతున్నాయి. విశాఖ సాల్వెంట్, సాయినార్, ర్యాంకీ పంపుహౌస్, విజయశ్రీ తదితర పరిశ్రమల్లో భారీ ప్రమాదాలు జరిగినప్పుడు సిఐటియు బాధిత కార్మికులకు అండగా నిలబడింది. నిత్యం భద్రత, ప్రమాణాల కోసం ఉద్యమించింది. స్థానిక నిర్వాసితులకు ఫార్మా కంపెనీల్లో 75 శాతం ఉద్యోగాలు కల్పించాలని నేటికీ పోరాడుతోంది.

ఫార్మా సిటీలో 85 ఔషధ పరిశ్రమలున్నాయి. పరవాడ ఫార్మాలో డెవలపర్‌గావున్న ర్యాంకీ యాజమాన్యం పర్యావరణ ప్రమాణాలు సరిగా పాటించకుండా, కంపెనీల నుంచి వచ్చిన రసాయనాలను ట్రీట్‌మెంట్ చేయకుండా సముద్రంలోకి విడిచిపెడుతోంది. విషతుల్యమైన ద్రావాలను కామన్ ఎంఫ్లూయెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్ (సిఇటిపి) ద్వారా శుద్ధి చేసి, విడిచిపెట్టకపోవడంతో తీరం సమీపంలో చేపలు చనిపోవడంతో మత్స్యకారులకు వేట తగ్గింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫార్మా గ్రామాల పాదయాత్రలో కాలుష్య నివారణకు చర్యలు తీసుకుంటామని ఇచ్చిన హామీ అమలుకాలేదు. ఈ నేపథ్యంలో నిరంతరం కార్మికుల హక్కులు, భద్రత, రక్షణ కోసం సిఐటియు పోరాడుతూనేవుంది. ఎన్నో పోరాటాలకు నాయకత్వం వహించి, విజయాలు సాధించిన సిఐటియు అనకాపల్లి జిల్లా 12వ మహాసభలు పరవాడలో జరగనున్నాయి. వీటిని జయప్రదం చేయాలని నాయకులు కోరుతున్నారు.

బయటపడ్డ బిజెపి ద్రోహం

కలుగుతుందన్నారు. పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తికాకుండా ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి నీటి లభ్యత ఉండదన్నారు. 8 లక్షల ఎకరాలకు సాగునీటి సౌకర్యం లభించదని తెలిపారు. విశాఖకు రైల్వేజోన్, వెనుకబడిన జిల్లాకు ప్యాకేజీ, జాతీయ విద్యా సంస్థలకు నిధులు మంజూరు వంటివేవీ కేంద్ర ప్రభుత్వం చేపట్టలేదన్నారు. పునర్విభజన చట్టంలో పేర్కొన్న వాటిని అమలుచేయకుండా, ప్రత్యేకహోదా ఇవ్వబోమని చెప్పడం దుర్మార్గమన్నారు. ఒకవైపు హోదా ఇవ్వకుండా, మరోవైపు స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరించేందుకు కేంద్రం మొండిగా ముందుకు వెళ్తోందని తెలిపారు. ప్రత్యేక హోదా ఇవ్వబోమన్న కేంద్ర ప్రభుత్వ ప్రకటనపై రాజకీయాలకు అతీతంగా ప్రజల ప్రయోజనాల కోసం ఉమ్మడి పోరాటాలకు పార్టీలు ముందుకు రావాలన్నారు. ఆంధ్ర ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ద్రోహం చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, ఇతర పార్టీలను కలుపుకొని ప్రత్యేక హోదా, విభజన హామీల సాధనకు, స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు కేంద్రంలోని బిజెపిపై పోరాటానికి సిద్ధం కావాలని కోరారు.

దీక్షల్లో నినాదాలు చేస్తున్న నాయకులు

స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను అడ్డుకుంటాం

రైతులు త్యాగం చేశారన్నారు. అయితే ఈ భూములలో అధిక భాగం నేటికీ స్టీల్‌ప్లాంట్ ఉపయోగంలో లేవన్నారు. ఒప్పందం ప్రకారం భూములు ఇచ్చిన రైతుల కుటుంబాల్లో వారికి స్టీల్‌ప్లాంట్‌లో ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందన్నారు. కానీ నేటికీ సుమారు 8500 మందికి ఉపాధి కల్పించలేదన్నారు. 50 ఏళ్ల గడిచినప్పటికీ ఉపాధి కల్పించలేదంటే ఇంతకంటే అన్యాయం మరొకటి ఉండదన్నారు. ఈ నేపథ్యంలో మిగులు భూములను నిర్వాసితులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్‌కు అవసరమైన గనులను కేటాయించాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు వై.కొండయ్య, ప్రధాన కార్యదర్శి కె.మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎటిఎం చోరీల కేసులో నిందితుల అరెస్టు

రూ.6.91,000 లక్షలు స్వాధీనం

విస్మయం గొలిపే వాస్తవాలు వెలుగులోకి..

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ నగరంలో శ్రీ కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ ఎటిఎంలలో ఉన్న సాంకేతిక లోపం ఆధారంగా ఎటిఎం చోరీలకు పాల్పడుతున్న ముఠాలోని ముగ్గురిని నగర పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఆ కేసుల వివరాలను వెల్లడించారు. నగరంలోని శ్రీ కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.శ్యామ్ కిషోర్ తమ ఎటిఎం మిషన్లలో పెట్టిన నగదు కన్నా విత్ డ్రా చేసిన నగదు ఎక్కువగా ఉంటుందని, దీనిపై ప్రాథమికంగా విచారించి అనధికారికంగా రూ.9,49,500 విత్ డ్రా అయ్యాయని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు రాజస్థాన్‌కు చెందిన సైకుల్, రషీద్, మస్కీమ్‌లను అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడు షారుక్ పరారీలో ఉన్నాడు.

చోరీలు ఇలా..

ప్రధాన నిందితుడు షారుక్ 2017 నుంచి వివిధ వ్యాపారాల నిమిత్తం విశాఖ వస్తూ, పోతూ ఉండేవాడు. ఈ క్రమంలో కనక మహాలక్ష్మి బ్యాంకు ఎటిఎంలో ఉన్న సాంకేతిక లోపాన్ని గుర్తించాడు. దీంతో పక్కా ప్రణాళిక రచించి రాజస్థాన్‌లోని తమ గ్రామంలోని ప్రజలతో వివిధ బ్యాంకులలో అకౌంట్లు ఓపెన్ చేసి వారి వద్ద నుంచి 78 ఎటిఎం కార్డులను తీసుకున్నాడు. అతని బంధువులు ముగ్గురుతో కలిసి నవంబర్ 30న నగరానికి వచ్చాడు. అనంతరం ఆ నలుగురు వివిధ హోటళ్లలో బస చేస్తూ 26 ఎటిఎం కార్డులు ఉపయోగించి 95 లావాదేవీల ద్వారా నగరంలోని కంచరపాలెం, మురళీనగర్, గాజువాక, అనకాపల్లిలలో ఉన్న నాలుగు ఎటిఎంల్లో రూ.9,49,500ను విత్ డ్రా చేశారు. అందులో ఈ నెల 2, 3 తేదీలలో 53 ట్రాన్సాక్షన్స్ ద్వారా రూ.5,29,500, 4 ,5 తేదీలలో 42 లావాదేవీల ద్వారా రూ.4,20,000 విత్‌డ్రా చేశారు. బ్యాంకు అధికారుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు నిర్వహించి ముగ్గురు నిందితులను సోమవారం సాయంత్రం పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం వారి నుంచి ఒక స్కూటీ, 12 కేజీల గంజాయి, రూ.6,91,000 నగదు, మూడు ఆండ్రాయిడ్ ఫోన్లు, 78 వివిధ బ్యాంకులకు చెందిన ఎటిఎం కార్డులు, ప్రధాన నిందితుడు ప్రయాణించిన ఎయిర్ ఇండియా ట్రావెల్ టికెట్లను స్వాధీనం చేసుకున్నారు.

సాంకేతిక లోపం ఇలా..

శ్రీ కనకమహాలక్ష్మి బ్యాంకు ఎటిఎంలోని లోపాన్ని సిపి వివరిస్తూ.. ఎటిఎం యంత్రం వెనక ఒక పవర్ బటన్ ఉంటుందని, ఖాతాదారులు నగదు విత్ డ్రా చేసే సమయంలో పిన్ నెంబర్ ఎంటర్ చేసిన తర్వాత ఆ పవర్ బటన్ ఆపేస్తే ఎటిఎం మిషన్ నుంచి డబ్బులు బయటికి వస్తాయని, కానీ అకౌంట్ నుంచి ఆ డబ్బులు కట్ అవ్వవని తెలిపారు. ఈ విషయాన్ని గ్రహించిన నిందితులు చాకచక్యంగా దొంగతనాలకు పాల్పడ్డారని ఆయన వివరించారు. కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన వెస్ట్ జోన్ ఎసిపి ఎ.నరసింహమూర్తి, అతని బృందాన్ని కమిషనర్ అభినందించారు.

ప్రభుత్వ ఒత్తిడితోనే సచివాలయ ఉద్యోగి మృతి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ప్రజలపై వేసే అనధికార పన్నులు వసూలు చేయలేక సచివాలయం ఉద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వీటికి కారణం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని టిడిపి మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి ఆరోపించారు. మంగళవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయం వద్ద సచివాలయ సిబ్బంది ధర్నా చేయాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. వీరందరినీ ఉద్యోగాల్లో నియమించింది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని గుర్తు చేశారు. టిడ్కో ఇళ్లు ఇప్పటికీ పూర్తి చేయడం లేదని, అర్హులను తొలగించి వైసిపి నేతలకు ఇళ్లు కేటాయించుకుంటున్నారని ఆరోపించారు. పేదవాడి గృహాల మీద రాజకీయం చేస్తున్నారని, ఆ ఇళ్లను వైసిపి నేతలు వెనుకుండి అమ్ముకుంటున్నారని అన్నారు. దమ్ముంటే గృహాల కేటాయింపు మీద విచారణ జరిపించాలని సవాలు విసిరారు. గతంలోని జివిఎంసి కమిషనర్లు అధికార పార్టీ వారి దోపిడీ కోసం చేయని పనులన్నీ ప్రస్తుత కమిషనర్ రాజబాబు చేస్తున్నారని, కింది స్థాయి అధికారులు కూడా సహకరిస్తున్నారని, వారందరూ జైలుకు వెళ్లే పరిస్థితి వస్తుందని తెలిపారు. అధికారులు ప్రభుత్వ నిబంధనల మేరకు విధులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం వేసే పన్నులు వసూలు చేయలేక ఒత్తిడికి గురై సచివాలయ ఉద్యోగి చంద్రమోహన్ చనిపోయినట్లు తోటి ఉద్యోగులు ఆరోపిస్తున్నారని, దీనిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

20న గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : టిడిపి క్రిస్టియన్ మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 20న పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్న 'గ్రాండ్ క్రిస్మస్' వేడుకల పోస్టర్‌ను ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో క్రైస్తవుల కోసం చేపట్టిన సంక్షేమ పథకాలను గుర్తు చేశారు. 20న పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇటువంటి కార్యక్రమాలు చేస్తూ వైసిపి దారుణాలను బయటపెట్టి, క్రిస్టియన్ మైనారిటీ భూములను ఆ పార్టీ బారి నుండి కాపాడేందుకు సర్వశక్తులా ఒడ్డాలన్నారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ప్రణవ్ గోపాల్, విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు ఉరుకుటి డేవిడ్, టిఎన్‌టియుసి నాయకులు విల్లా రామ్‌మోహన్ కుమార్ పాల్గొన్నారు.

పవన్‌పై విమర్శలు దారుణం

కలెక్టరేట్ : మత్స్యకార సామాజిక తరగతికి చెందిన మంత్రి సీదిరి అప్పలరాజు ఆ సామాజిక తరగతికి ఎటువంటి మేలు చేయలేదు సరికదా.. పవన్ కల్యాణ్ పట్ల అనవసర వ్యాఖ్యలు చేయడం దారుణమని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ అన్నారు. మంగళవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీదిరి అప్పలరాజు ఒక జెట్టీ కూడా నిర్మించలేదన్నారు. కళింగపట్నంలో మత్స్యకార జెట్టీ ఏమైందో చెప్పాలన్నారు.

వినికిడి యంత్రాల పంపిణీ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : దీన్ దయాల్ శ్రవణ ఫౌండేషన్ సేవలు మిజోరం, ఒడిశా ప్రాంతాలకు విస్తరించాలని మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబు అన్నారు. దీన్ దయాల్ శ్రవణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినికిడి లోపం 200 మందికి ఉచితంగా మంగళవారం వినికిడి యంత్రాలు పంపిణీ చేశారు. మద్దిలపాలెం కళాభారతిలో జరిగిన ఈ కార్యక్రమానికి హరిబాబు అతిథిగా హాజరై మాట్లాడారు.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM
I.A.665/2022 in O.S.488/2018

Between :
Paravettil Kunath Srijith ...Petitioner/Plaintiff
And
Paravada Prabhakara Rao & others ...Respondents/Defendants

NOTICE

To,
R-2 : Paravada Rajesh, S/o. Late Prabhakara Rao,Hindu, aged about 37 years, R/at D.No.GF-II, Ravi Hights,Sampathnagar, Madhurawada, Visakhapatnam.
R-3 : Paravada Kishore, S/o. Late Prabhakara Rao, Hindu, aged about 34 years, Rest-do-
R-4 : Paravada Jagadish, S/o. Late Prabhakara Rao, Hindu, aged about 31 years, Rest-do-

Please take notice that the above named petitioner/plaintiff filed the above I.A against all of you and the matter stands posted to **23-12-2022** for your appearance. You are here by required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **23-12-2022** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

G. PARVATEESWARA RAO,
Advocate,
Visakhapatnam.
Cell :8801200039.

IN THE HON'BLE DISTRICT CONSUMER DISPUTE REDRESSAL COMMISSION-II, AT : VISAKHAPATNAM
C.C. 258/2022

Between:
Kandula Chalapathi Rao & another ...Complainants
And:
Pusarla Visweswara Rao and another ...Opposite Parties

NOTICE

To,
Opposite Party No.2:- KARPURAPU DEEPIKA, W/o. P. Subhash, C/o."The Address", Mithilapuri Colony,Visakhapatnam.

WHEREAS the Complainants herein filed the above C.C. 258/2022 in against the Opposite Parties to hand over the Flat to the Complainants by receiving balance sale consideration and other reliefs. The matter stands posted to **29-12-2022** for your appearance in the above Commission. You are there fore called upon to appear before the Court on **29-12-2022** at **10:30 A.M.**, either in person or through an Advocate, failing which the matter will be decided in your absence.

(As per the Orders of the Hon'ble Commission)
M. RAMDAS,
Advocate
47-11-13, Dwarakanagar,
Visakhapatnam

IN THE HON'BLE COURT OF THE I ADDL. JUNIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM
O.S. 316/2022

Between :
Canara Bank, SME Branch, Sankaramatham Road, Visakhapatnam, Rep. by its Branch Manager ...Plaintiff-Bank
And
M/s. S.V. Care, Rep. by its Prop: Sri B. Naveen Kumar & Another ...Defendants

SUMMONS

To,
D-1: M/s. S.V. Care, Rep. by its Prop: Sri B. Naveen Kumar, S/o. B. Kamalanadhan, D.No.46-24-4, 1st Floor, Sony Care Building, Besides Dwaraka Inn, Mandavari Street, Visakhapatnam-16.
D-2: Sri B. Naveen Kumar, S/o. B. Kamalanadhan, Proprietor : M/s. S.V. Care, Hindu, aged about 34 years, R/atD.No.51-13-20/2, Nakkavani palem, Seethammadhara, Visakhapatnam-13.

Please take notice that the above named Plaintiff-Bank has instituted the above suit against both of you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **20-01-2023** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **20-01-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

K. NARASIMHA SAI, Advocate
Visakhapatnam, **Cell : 9885458030.**

ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి : ముత్తంశెట్టి

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో మంగళవారం జివిఎంసి ఒకటో జోన్ పరిధిలో ఉన్న పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. రాజకీయ ప్రత్యర్థులు ఎన్ని కుట్రలు, కుయుక్తులు పాల్పడినా సరే 2024 ఎన్నికల్లో వైసిపి విజయం తథ్యమని స్పష్టం చేశారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి సమాంతరంగా జరుతుందన్నారు. మాజీ మంత్రి బాలరాజు మాట్లాడుతూ, వైసిపి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు, పిఎసిఎస్ అధ్యక్షులు అక్కరమాని రామునాయుడు, మాజీ కౌన్సిలర్లు కొప్పల రమేష్, ఎం.లక్ష్మణరావు, జివి.రమణ, జగుపిళ్ల ప్రసాద్, కె.ఎల్లాజీ, వైసిపి నాయకులు ఎన్.కరుణాకరరెడ్డి, ఎం.షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

మట్టి తొలగింపు

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఇటీవల కురిసిన వర్షాలకు స్థానిక బీచ్ రోడ్డులో ఉన్న ఉమర్ అలీషా ఆశ్రమం వద్ద రోడ్డుపైకి వచ్చిన ఎర్రమట్టిని జివిఎంసి ఒకటో జోన్ అధికారులు మంగళవారం యంత్రాల సాయంతో తొలగించారు. రోడ్డుపైకి ఎర్ర మట్టి చేరడం వల్ల వాహనాలు, స్థానికుల రాక పోకలకు ఇబ్బంది ఎదురవుతున్న నేపథ్యంలో జోనల్ కమిషనర్ ఎస్.వెంకటరమణ ఆధ్వర్యాన మట్టి తొలగింపు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ బి మహాలక్ష్మినాయుడు, మూడో వార్డు వైసిపి నాయకులు జి.మధునాయుడు, ఎ సూర్య ప్రకాష్, జి.సన్యాసినాయుడు పాల్గొన్నారు.

నవోదయలో జాతీయ భాషా దినోత్సవం

ప్రజాశక్తి- పిఎం.పాలెం : ప్రముఖ తమిళ కవి సుబ్రహ్మణ్య భారతి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న భారతీయ భాషా దినోత్సవ కార్యక్రమం ముగింపును కొమ్మాది నవోదయ విద్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ, భాష, సంస్కృతి పట్ల అవగాహనను కలిగించే ఉపన్యాసాలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకరరావు, భక్తవత్సలం, శ్రీధర్, ప్రిస్కిల్లా, రమాదేవి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గం పరిధి బిలాల్ కాలనీ కొండవాలు ప్రాంతంలో ఇటీవల ప్రమాదవశాత్తు కమ్మల ఇల్లు దగ్ధమై యువతి సజీవదహనమైన బాధిత కుటుంబాన్ని జనసేన డాక్టర్ సెల్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బొడ్డేపల్లి రఘు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జరిగిన సంఘటన తమ పార్టీ శ్రేణులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. అగ్ని ప్రమాదంతో కుటుంబ సభ్యురాలిని పోగొట్టుకుని ఇల్లు లేక రోడ్డున పడ్డ ఆ కుటుంబానికి బాసటగా నిలిచేందుకు నిర్ణయించుకున్నామని చెప్పారు. 10రోజుల్లో ఆ స్థలంలో కొత్త ఇంటిని నిర్మించి ఇస్తామని బొడ్డేపల్లి రఘు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కిరణ్ ప్రసాద్, యడ్లపల్లి కళ, ప్రియాంక బరాటం పాల్గొన్నారు.

ఎట్టకేలకు ఆర్‌బికెల ద్వారా ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి- ఆనందపురం : మండలంలోని బోని గ్రామంలో జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ విశ్వనాధన్, వ్యవసాయ అధికారులు పర్యటించారు. బోని గ్రామంలో 15 రోజుల క్రితమే కోతలు కోసి అమ్మడానికి సిద్ధంగా ఉన్న ధాన్యం కల్లాల్లో కుప్పలు పోసుకొని రైతులు ఎదురుచూస్తున్నారు. తుపాన్ కారణంగా ధాన్యం కల్లాల్లో ఉండిపోవడంపై పత్రికల్లో వచ్చిన కథనాలపై కలెక్టర్ స్పందించారు. బోని గ్రామాన్ని సందర్శించారు. ధాన్యాన్ని పరిశీలించారు. రైతు భరోసా కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోలు చేపట్టారు. 800 టన్నుల ధాన్యాన్ని ఆనందపురం సహకార బ్యాంక్ వారు ఆర్‌బికె ద్వారాకొనుగోలు చేసినట్లు వ్యవసాయ అధికారి సంధ్యా రత్నప్రభ తెలిపారు. రైతు భరోసా కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి ఉద్యోగుల పని తీరును, డిజిటల్ కైవైసిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కె.అప్పలస్వామి, సివిల సప్లై జిల్లా మేనేజర్ రాజేశ్వరి, సహాయ వ్యవసాయ సంచాలకులు బి.విజయప్రసాద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు, సర్పంచ్ బోని అప్పలకొండ, సన్యాసినాయుడు, గ్రామ వ్యవసాయ సహాయకులు జి.దిలీప్ చక్రవర్తి పాల్గొన్నారు.

ధాన్యాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ మల్లికార్జున, జెసి విశ్వనాధన్

పార్టీ బలోపేతానికి కృషి : అక్కరమాని

సమావేశంలో మాట్లాడుతున్న అక్కరమాని విజయనిర్మల

ప్రజాశక్తి - ఆరిలోవ : పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్తా సైనికుని వలే కృషిచేయాలని వైసిపి తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల పిలుపునిచ్చారు. జివిఎంసి 9, 12, 13 వార్డుల కార్పొరేటర్లు కోరుకొండ స్వాతీదాస్, అక్కరమాని రోహిణి, కెల్ల సునీత, 10వ వార్డు వైసిపి ఇన్‌ఛార్జి జగ్గుపిల్ల అప్పలరాజు ఆధ్వర్యాన మంగళవారం కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయనిర్మల మాట్లాడుతూ, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని కోరారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి సచివాలయానికీ ముగ్గురు కన్వీనర్లను నియమిస్తున్నట్లు తెలిపారు. వీరితో పాటు గృహ సారథులను కూడా నియమిస్తున్నట్లు చెప్పారు. వీరందరూ సమన్వయం చేసుకొని ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరేవిధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అక్కరమాని వెంకటరావు, ఆయా వార్డుల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని గిడిజాల గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలను భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభించారు. గిడిజాల పంచాయతీ దిబ్బడిపాలెం సమీపంలో రూ.50 లక్షలతో సామాజిక భవనం నిర్మాణానికి, రూ.16 లక్షలతో గిడిజాలలో డిజిటల్ లైబ్రరీ, రూ.16.75 లక్షలతో బల్క్ మిల్క్ సెంటర్, రూ.15 లక్షలతో దిబ్బవానిపాలెంలో అంగన్వాడీ భవనం నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మూడేళ్లలో గిడిజాల పంచాయతీలో రూ.10.38 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మజ్జి శారదాప్రియాంక, వైస్ ఎంపిపి పి.శ్రీను, బోట్ట ధనలక్ష్మి, రామకృష్ణ, సర్పంచ్ శినగం అప్పలరాజు, వైసిపి మండల ఉపాధ్యక్షులు కోరాడ ముసలి నాయుడు, నాయకులు కాకర్లపూడి వరహాలరాజు, శ్రీకాంత్ రాజు, మజ్జి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ఆటంకంపై ఆగ్రహం

అభివృద్ధి పనులకు ఆటంకంపై పంచాయతీ రాజ్ అధికారులపై ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. జల జీవన మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ తాగు నీటిని అందించాల్సిన అధికారులు పనులు చేయడంలో తాత్సారం చేస్తున్నారని ఆగ్రహించారు. నిధులు మంజూరైనా పనులు చేయకపోతే తిరిగి వెనక్కి వెళ్లిపోతాయని గుర్తించాలని హితవుపలికారు. గ్రామాలలో గుంటలు లేని రోడ్లు కనిపించాలని అధికారులను ఆదేశించారు.

నేరాలు ఘోరాలు

గ్యాస్ సిలిండర్లు, పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి- పిఎం పాలెం : మధురవాడ, రుషికొండ ప్రాంతంలో మంగళవారం విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి గ్యాస్ సిలిండర్లు, పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. విజిలెన్స్ సిఐ తిరుపతిరావు, సివిల్ సప్లై చెకింగ్ ఇన్‌స్పెక్టర్ బి.రమణ దాడుల్లో పాల్గొన్నారు. రేవల్లపాలెం సమీపంలో విఐఎన్ ఎడ్యుకేషన్ ఐటిఐ క్యాంపస్‌లో నిర్వహిస్తున్న వంటల్లో అనధికారికంగా గ్యాస్ సిలిండర్లు వినియోగాన్ని గుర్తించారు. వారి నుంచి 48 గ్యాస్ సిలిండర్లు స్వాధీనం చేసుకొని జరిమానా విధించారు. పెద్ద రుషికొండ ప్రాంతంలో అమ్మవారి గుడి వద్ద ఆటోలో 8 పిడిఎస్ బియ్యం బస్తాలను గుర్తించారు. నిందితుని ఇంటి వద్ద మరో 10 బస్తాలను గుర్తించి మొత్తం 950 కిలోల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

సెలవులు అమలు చేయాల్సిందే : సీతారాం

ప్రజాశక్తి-సిరిపురం : అన్ని ప్రభుత్వ, ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ప్రతి ఆదివారమూ, నెలలో రెండో శనివారం సెలవులను తప్పకుండా అమలుచేయాల్సిందేనని ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం స్పష్టంచేశారు. సెలవులు అమలులో ఆయా విద్యా సంస్థలు చేపడుతున్న చర్యలపై సీతారాం ఇంటర్మీడియట్ బోర్డు ఆర్ఐఒ ఆర్.సత్యనారాయణ, జిల్లా బాలల సంరక్షణ అధికారి అల్లు సత్యనారాయణ, చైల్డ్ లైన్ జిల్లా కో-ఆర్డినేటర్ డేవిడ్ రాజు, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో మంగళవారం సిరిపురం జంక్షన్‌లోని నారాయణ కళాశాలను సందర్శించారు. విద్యార్థులు, కళాశాల ప్రతినిధులతో భేటీ అయ్యారు. సెలవులు ఎంతవరకు అమలు చేస్తున్నది అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో జి.శ్రీదేవి, పి.వెంకటకుమారి, పి.శేఖర్, కె.ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల క్రికెట్ పోటీల్లో కర్ణాటక గెలుపు

ప్రజాశక్తి -పిఎం పాలెం : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం క్రికెట్ మైదానంలో తానా ఆధ్వర్యాన ఈ నెల 9వ తేదీ నుంచి జరుగుతున్న వికలాంగుల దక్షిణభారత క్రికెట్ కప్ 2022 పోటీలు మంగళవారంతో ముగిసాయి. కర్ణాటక జట్టు విజేతగా నిలిచింది. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఆంధ్ర, కేరళ, తెలంగాణా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన జట్లు పాల్గొనగా మంగళవారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌లో కర్ణాటక, తమిళనాడు జట్లు తలపడ్డాయి. ముందుగా బ్యాటింగ్ చేసిన తమిళనాడు జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టపోయి 127 పరుగులు చేయగా, కర్ణాటక జట్టు 12.3 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించి విజయాన్ని అందుకుంది. అనంతరం వికలాంగులకు ట్రై సైకిళ్లు, వృద్ధులకు రగ్గులు పంపిణీచేశారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. విజేతలను గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్, తానా ఫౌండేషన్ అధ్యక్షుడు లావు అంజనేయ చౌదరి, చైర్మన్ యార్లగడ్డ వెంకటరమణ, ట్రస్టీ రవిసామినేని, క్రీడా విభాగం కో-ఆర్డినేటర్ శశాంక్ యార్లగడ్డ, ఆంధ్రప్రదేశ్ వీల్‌చైర్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎమ్.శామ్యూల్ బెంజిమన్, కార్యదర్శి రామన్ సుబ్బారావు, పోటీల నిర్వాహక కార్యదర్శి రత్నాకరరావు, గీతం క్రీడా విభాగం డైరెక్టర్ కె.అరుణా కార్తిక్ తదితరులు అభినందించారు.

పాఠశాలల్లో విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలు

ప్రజాశక్తి-యంత్రాంగం

పలు పాఠశాలల్లో విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలు మంగళవారం నిర్వహించారు.

పద్మనాభం : విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించడానికి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయని పద్మనాభం ఎంపిపి కె.రాంబాబు అన్నారు మండలంలోని ఆర్‌వి.పురం జిల్లా పరిషత్ హైస్కూల్లో మండల స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. 12 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. కాలుష్యం, పరిశుభ్రమైన తాగునీరు, కరోనా వంటి వ్యాధుల నివారణకు తీసుకునే చర్యలపై ప్రదర్శనలో ఉంచారు. ఈ సైన్స్ ఫెయిర్‌లో అనంతవరం జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రథమ స్థానం, పద్మనాభం జిల్లా పరిషత్ హైస్కూల్ 2వ స్థానాన్ని సాధించినట్లు ఎంపిపి తెలిపారు.

తగరపువలస : చిట్టివలస జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. జివిఎంసి ఒకటో జోన్ పరిధిలోని పలు జిల్లా పరిషత్, జివిఎంసి, ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొని 110 నమూనాలు ప్రదర్శించారు. 2023 జనవరిలో జరుగనున్న జిల్లా స్థాయి విద్యా వై జ్ఞానిక ప్రదర్శనకు 18 నమూనాలు ఎంపికైనట్లు చిట్టివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పొట్నూరు మురళీ మోహనరావు తెలిపారు. ముందుగా భీమిలి ప్రభుత్వ డైట్ ప్రిన్సిపల్ యు మాణిక్యంనాయుడు ఈ ప్రదర్శనను ప్రారంభించారు. నలుగురు డైట్ అధ్యాపకులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థినులు

ఆనందపురం : గిడిజాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను ఎంఇఒ ఎస్ఎస్.పద్మావతి ఆధ్వర్యాన నిర్వహించారు. 15 జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు చెందిన 60 వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రదర్శించారు. ఎంపిపి డాక్టర్ మజ్జి శారదా ప్రియాంక, వైస్ ఎంపిపి పాండ్రంకి శ్రీను ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో వైజ్ఞానిక ఆలోచనలు పెంపొందిస్తాయని తెలిపారు. న్యాయవాది చంద్రమౌళి, ఎంపిపి, వైస్ ఎంపిపి, సర్పంచ్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సత్యనారాయణ పాత్ర, మండల యాక్టివ్ టీచర్ శరగడం సమత, అంజన కుమారి నిర్వాహకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శినగం అప్పలరాజు, వైసిపి వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, బీసీ సెల్ నాయకులు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవ : ఆరిలోవలోని తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను మేయర్ గొలగాని హరి వెంకట కుమారి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మండలంలోని 13 ఉన్నత పాఠశాలల నుంచి సుమారు 67 నమూనాలను ప్రదర్శనలో ఉంచారు. ప్రతి అంశం నుంచి మూడు నమూనాలను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. ఈ నెల 27, 28 తేదీల్లో నిర్వహించబోయే జిల్లా స్థాయి ప్రదర్శనలకు గోపాలపట్నం, తోటగరువు, మారికవలస, చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఎంపిక చేసినట్టు న్యాయ నిర్ణేతలు అల్లావుద్దీన్, బిఎస్.మూర్తి, పవన్ ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్‌జిసి జిల్లా కో-ఆర్డినేటర్ ఎస్.బాబూరావు, తోటగరువు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గాభవాని, పిఎంసి చైర్మన్ ధనలక్ష్మి పర్యవేక్షించారు.

అనంతబాబు కేసును సిబిఐకి అప్పగించాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : హత్యకేసులో నిందితుడిగా ఉన్న ఎమ్మెల్సీ అనంతబాబు కేసును సిబిఐకి అప్పగించాలని విరసం ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు డిమాండ్‌చేశారు. అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దళిత యువకుడిని అతి కిరాతకంగా హత్యచేసి జైల్లో ఉన్న అనంతబాబుకు వ్యతిరేకంగా వాదించాల్సిన ప్రాసిక్యూషన్ వైఫల్యం కారణంగానే ఆయనకు బెయిల్ వచ్చిందని ఆరోపించారు. హంతకుడు బయటకు వస్తే సుబ్రహ్మణ్యం కుటుంబానికి ప్రాణహాని ఉంటుందని ఆందోళన వ్యక్తంచేశారు. నిందితుడు అనంతబాబును కాపాడేందుకు పోలీసులు, ప్రాసిక్యూషన్ ఉద్దేశపూర్వకంగానే సకాలంలో చార్జిషీట్ వేయకుండా లొసుగులతో కోర్టును తప్పుదారి పట్టించారని ఆరోపించారు. ఈ కేసులో సహ నిందితులను నేటికీ అరెస్ట్ చేయకుండా ప్రభుత్వం అనంతబాబును బెయిల్ తెచ్చిందని విమర్శించారు. పోలీసుల విచారణ పారదర్శకంగా లేని నేపథ్యంలో కేసును సిబిఐకి అప్పగించాలని డిమాండు చేశారు. భీమ్‌సేన అధ్యక్షుడు కె.చిన్నారావు మాట్లాడుతూ, అనంతబాబును ఎమ్మెల్సీ నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో సోదదాసి సుధాకర్, కోల హరిబాబు, ఈతలపాక సుజాత, వి.దుర్గారావు, బి.కరుణ, మంగవేణి, రమణ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో పేరు ప్రఖ్యాతలు : కాయల

ప్రజాశక్తి-సీతమ్మధార : క్రీడలతో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవచ్చని ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి అన్నారు. నవంబర్ 24 నుంచి డిసెంబర్ 4 వరకు జరిగిన కామన్‌వెల్త్ క్రీడల్లో పవర్ లిఫ్టింగ్ పోటీల్లో భారత్ తరుపున పాల్గొని నాలుగు స్వర్ణాలు సాధించిన విశాఖకు చెందిన బోధంకి అనిల్‌కుమార్‌ను వెంకటరెడ్డి సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఘనంగా వెంకటేష్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-సీతమ్మధార : జ్యోతి సినిమా హాల్‌లో విక్టరీ వెంకటేష్, రానా ఫ్యాన్స్ ఆధ్వర్యాన వెంకటేష్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ సీతంరాజు సుధాకర్, 29వ వార్డు కార్పొరేటర్ ఉరికిటి నారాయణరావు, 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు, 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కర్ హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ, కుటుంబసమేతంగా చూడదగ్గ ఎన్నో సినిమాల్లో వెంకటేష్ నటించారని తెలిపారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 31వ వార్డు నాయకులు బత్తిన నవీన్, బాపు ఆనంద్, విక్టరీ వెంకటేష్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

14వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 14వ వార్డు పరిధి బాలయ్యశాస్త్రి లే-అవుట్, గురుద్వార్ జంక్షన్, రమా హాస్పిటల్ రోడ్డులో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు, కార్పొరేటర్ కె.అనిల్‌కుమార్ రాజు కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజల సమస్యలనడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 55వ వార్డు కార్పొరేటర్ కెవిఎన్ శశికళ, మాజీ కార్పొరేటర్ బాక్సర్ రాజు, ఆళ్ళ శివ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సారథులు, కన్వీనర్ల ఎంపికకు సమావేశం

ప్రజాశక్తి - ములగాడ : జివిఎంసి 59వ వార్డులో గ్రామ సారథులు, కన్వీనర్లు ఎంపిక కోసం వార్డు కార్పొరేటర్, వైసిపి అధ్యక్షులు పుర్రె.పూర్ణశ్రీ సురేష్, ఇన్‌ఛార్జి రేవల్ల సత్యనారాయణ ఆధ్వర్యాన మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పుర్రె సురేష్ యాదవ్ మాట్లాడుతూ, బాధ్యతగా, పారదర్శకంగా ప్రజలకు సేవ చేద్దాం, ప్రభుత్వ ఆశయాలను నెరవేరుద్దాం అనే సంకల్పం కలిగినవారు గ్రామ కన్వీనర్లు, గ్రామ సారథులుగా ఉండడానికి తమ పేర్లు ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి ఆశయాలు, ఆలోచనలను అమలు చేసే బాధ్యతను తమ భుజాన వేసుకుంటామని వక్తలు మాట్లాడారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి- కంచరపాలెం : జివిఎంసి 55వ వార్డు పరిధి ధర్మానగర్ వద్ద రూ.1.50 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కె.కె రాజు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కెకె.రాజు మాట్లాడుతూ, వార్డుల్లో మౌలిక వసతులు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ శశికళ, జోన్ -5 కమిషనర్ ఆర్‌జివి.కృష్ణ, ఇఇ శ్రీనివాసరావు, డిఇ భరణికుమార్, ఎఇ అర్చన, ఎల్ల సిద్ధార్థ, దుప్పలపూడి శ్రీనివాస్, రత్నాకర్, ఎర్రంశెట్టి శ్రీనివాస్, జె.గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

48వ వార్డులో...

జివిఎంసి 48వ వార్డు పరిధి ఇందిరానగర్ - 4 కొండవాలు ప్రాంతంలో రూ.1.70 కోట్లతో చేపట్టనున్న సామాజిక భవన నిర్మాణం, మరికొన్ని అభివృద్ధి పనులకు మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, వైసిపి సమన్వయకర్త కెకె.రాజు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కెకె.రాజు మాట్లాడుతూ, ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నామని చెప్పారు.

మహిళల ఫిర్యాదుపై స్పందించాలి

వెస్ట్ సబ్ డివిజన్ ఎసిపి అన్నెపు నరసింహామూర్తి

సచివాలయ మహిళా పోలీసులతో మాట్లాడుతున్న ఎసిపి నరసింహామూర్తి

ప్రజాశక్తి -కంచరపాలెం : మహిళల ఫిర్యాదులపై తక్షణం స్పందించాలని వెస్ట్ సబ్ డివిజన్ ఎసిపి అన్నెపు నరసింహామూర్తి సచివాలయం మహిళా పోలీసులకు సూచించారు. కంచరపాలెం పోలీస్ స్టేషన్‌ను మంగళవారం ఆయన సందర్శించారు. సచివాలయ మహిళా పోలీసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలతో మమేకమై తమ పరిధిలో ఉన్న ప్రాంతాల్లో సమస్యలపై పట్టు సాధించాలని సూచించారు. ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రతి సచివాలయ మహిళా పోలీస్‌కు ఒక కానిస్టేబుల్ అందుబాటులో ఉంటారని తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, మహిళలు, యువతల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలన్నారు. వార్డుల వారీగా సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో ఉన్న ఆలయాలు ఇతర ప్రభుత్వ సముదాయాలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని చెప్పారు. అనంతరం సిఐ ఎస్.విజయ్‌కుమార్‌తో మాట్లాడారు. పెండింగ్ కేసులపై ఆరా తీశారు. పెండింగ్ కేసులు త్వరిత గతిన పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు షమీర్, రవి కిషోర్, దివ్యభారతి పాల్గొన్నారు.

టిడిపికి కనబడని అభివృద్ధి : వైసిపి

ప్రజాశక్తి-గాజువాక: మూడేళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీకి కనిపించడం లేదని గాజువాక వైసిపి కార్పొరేటర్లు బొడ్డు నరసింహపాత్రుడు, రాజాన రామారావు ఎద్దేవా చేశారు. గాజువాక బీసీ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మార్డుపూడి పరదేశి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, టిడిపి చేపట్టిన ఇదేం ఖర్మ కార్యక్రమంపై స్పందిస్తూ మాట్లాడారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు దోచుకోవడం, దాచుకోవడమే పనిగా వ్యవహరించారని, ఇప్పుడే నీతి కబుర్లు చెబుతున్నారని విమర్శించారు. అన్ని వార్డుల్లోనూ అభివృద్ధి కార్యక్రమాలు చురుగ్గా జరుగుతున్నా టిడిపికి కనబడకపోవడం శోచనీయమన్నారు. సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో ప్రతి వార్డులో రోడ్లు, కాలువల నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని చెప్పారు. అభివృద్ధి శిలాఫలకాలకే పరిమితమైందని మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఒక్క 65వ వార్డులోనే రూ.ఐదున్నర కోట్లతో పనులు చేపట్టినట్లు తెలిపారు. వార్డులో శ్మశాన వాటికను గతంలో టిడిపి పాలకులు నిర్లక్ష్యంగా వదిలేస్తే నేడు దానిని ఉద్యానవనంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. కొండవాలు ప్రాంతాలను గాలికి వదిలేసిన టిడిపి నేతలు ఇప్పుడు మొసలి కన్నీరు కార్చడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్దాల అప్పారావు, నాగిశెట్టి శ్రీనివాస్, గంగులూరి రోజారాణి, ఇరోతి గణేష్, లోకనాథం, సింగంపల్లి దేముడు, జుత్తు లక్ష్మి, కొలంటి దేవి, గొందేశి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డ్రైవింగ్ శిక్షణకు దరఖాస్తులు

ప్రజాశక్తి -కంచరపాలెం : కంచరపాలెం ఓల్డ్ ఐటిఐలో హెవీ, లైట్ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ కోసం ఈ నెల 16 నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రిన్సిపల్ జె.శ్రీకాంత్ తెలిపారు. హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణకు అభ్యర్థులు 21 సంవత్సరాలు నిండి, లైట్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు ఒక సంవత్సరం అనుభవం ఉన్నవారు అర్హులని తెలిపారు. లైట్ వెహికల్ డ్రైవింగ్ శిక్షణకు 18 సంవత్సరాలు నిండి లైట్ వెహికల్ డ్రైవింగ్ లెర్నర్స్ లైసెన్స్ కలిగి ఉండాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9885213809, 91779 67397ను సంప్రదించాలని సూచించారు.

'ఉత్తరం'లో గ్రీవెన్స్

ప్రజాశక్తి-సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా వైసిపి సమన్వయకర్త కెకె.రాజు మంగళవారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన పలువురు కార్యాలయానికి విచ్చేసి తమ సమస్యలను కెకె రాజుకు స్వయంగా విన్నవించారు. వారి నుంచి వినతి పత్రాలు స్వీకరించి అధికారులతో కెకె.రాజు మాట్లాడారు. కొన్నింటిని వెంటనే పరిష్కరించారు. మరికొన్నింటిని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

శ్మశాన వాటికలో షెల్టర్ ఏర్పాటుకు వినతి

ప్రజాశక్తి -గాజువాక : వై జంక్షన్ వద్ద ఉన్న శ్మశాన వాటికలో నిరీక్షకు షెల్టర్ ఏర్పాటు చేయాలని సుందరయ్య కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్‌వికె.పరశురాం మంగళవారం జివిఎంసి కమిషనర్ రాజాబాబుకు, ఎమ్మెల్యే నాగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. మూడు వార్డులకు చెందిన ప్రజలకు ఈ శ్మశాన అందుబాటులో ఉందని తెలిపారు. ప్రమాదంలో చనిపోయిన వారు, ఆసుపత్రిలో చనిపోయిన వారిని తీసుకొస్తే వై జంక్షన్ రోడ్డు పక్కన మృతదేహాన్ని ఉంచాల్సి వస్తుందని వివరించారు. దీనివల్ల ఎండలు, వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందిపడుతున్నారని తెలిపారు.

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న పరశురాం

అగనంపూడి సమస్యలపై వినతి

అగనంపూడి సమస్యలపై జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబుకు ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, ఫార్మాసిటీ నిర్వాసిత కాలనీ నాయకులు కసిపల్లి శ్రీనివాసరావు వినతి పత్రం అందజేశారు. అగనంపూడి టోల్ గేటును తొలగించాలి, 88వ వార్డు పరిధి తలారివానిపాలెం వద్ద ఉన్న రైల్వే బ్రిడ్జి అండర్ గ్రౌండ్ రోడ్డు విస్తరణ చేయాలని, అగనంపూడి జాతీయ రహదారి నుంచి దువ్వాడ రైల్వే స్టేషన్ వరకు విద్యుత్ దీపాలు వెయ్యాలని, అగనంపూడి కేన్సర్ హాస్పిటల్ నుంచి ఏడు చెట్టు మర్రిపాలెం వరకు రోడ్డు విస్తరణ చేసి విద్యుత్ దీపాలు వేయాలని, అగనంపూడిలో రైతు బజారు ఏర్పాటుచేయాలని, శ్మశాన వాటికను అభివృద్ధి పరచాలని, సివేజ్ ట్రీట్‌మెంట్‌ప్లాంట్‌ను వినియోగంలోకి తీసుకురావాలని వినతిలో కోరారు.

ట్రాఫిక్‌పై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-పెందుర్తి: స్థానిక ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో ట్రాఫిక్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ అశోక్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనల అతిక్రమణతోనే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. ఫుట్ బోర్డు బస్సు ప్రయాణం ప్రమాదకరమని, యువత గమనించాలని కోరారు. గతంలో జరిగిన కొన్ని రోడ్డు ప్రమాదాలను, వాహన చోదకుల నిర్లక్ష్యంతో చేసే తప్పిదాలను సీసీ కెమెరాల్లో రికార్డయిన దృశ్యాలను విద్యార్థుల ఎదుట ప్రదర్శించారు. ఆదర్శ్ డిగ్రీ కళాశాల సెక్రటరీ టి.తీయోఫిల్లస్ మాట్లాడుతూ, రోడ్డుపై నిర్లక్ష్య ధోరణి వల్ల విలువైన జీవితాన్ని కోల్పోతున్నారని, అతివేగం ప్రమాదకరమని తెలిపారు. ఈ సదస్సును కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, బాల్సన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గౌతంబాబు పాల్గొన్నారు

ప్రవాస యోజన బిందువుల సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న విజయ్‌బాబు

ప్రజాశక్తి- కంచరపాలెం : జివిఎంసి 57వ వార్డు ఐటిఐ జంక్షన్ సిద్ధార్థనగర్ గ్రౌండ్‌లో బిజెపి ఓబిసి మోర్చ ఇన్‌ఛార్జి దాసరి శివశంకరరావు, కంచరపాలెం మండల అధ్యక్షులు కోరిబిల్లి హిమబిందు ఆధ్వర్యాన ప్రవాస యోజన బిందువులు మండల స్థాయి సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవాస యోజన ఇన్‌ఛార్జి కె.విజయ్‌బాబు మాట్లాడుతూ, బిజెపిని మండల స్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు. పార్టీ దిగువ స్థాయి నుంచి బలోపేతం చేయడమే లక్ష్యంగా వ్యూహాలను సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. బూత్ కమిటీల ఏర్పాటు, మండలంలో సమస్యలను గుర్తించడానికి మండల స్థాయిలో సోషల్ మీడియా, కన్వీనర్, కో-కన్వీనర్లతో కమిటీలను ఏర్పాటుచేసేందుకు సమావేశంలో తీర్మానించినట్లు చెప్పారు. ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం కింద ఇచ్చిన ఇళ్లను రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు ఇప్పటివరకు ఇవ్వలేదని, దీనిపై ఈనెల 16వ తేదీ నుంచి 15 రోజులు పాటు లబ్ధిదారులను కలిసేందుకు నిర్ణయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబిసి వెస్ట్ కన్వీనర్ రాపేటి నారాయణరావు, దాసరి సముద్రం, పిల్లి కనకరాజు, మెంటి సుబ్రహ్మణ్యం, మల్ల మహేష్, ఎల్లపు నర్సింగరావు తులసి, కుమారి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి -గాజువాక : గాజువాకలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు తెలిపారు. గాజువాక జోనల్ ఆఫీస్‌లో వాయిస్ ఆఫ్ గాజువాక ఆధ్వర్యాన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గాజువాకలో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని చెప్పారు. పారిశుధ్య నివారణకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొన్నారు.

కార్మిక సమస్యలపై నిరంతర పోరాటం

సిఐటియు అనకాపల్లి మండల మహాసభలో శంకరరావు

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకరరావు

సిఐటియు అనకాపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణ, పరమేశ్వరరావు

ప్రజాశక్తి-అనకాపల్లి

అన్ని రంగాల కార్మికుల సమస్యలపై సిఐటియు నిరంతరం పోరాటం చేస్తుందని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకరరావు అన్నారు. స్థానిక దొడ్డి రామునాయుడు భవనంలో సిఐటియు అనకాపల్లి మండల మహాసభ వారాది సత్యనారాయణ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను హరిస్తున్నాయన్నారు. మోడీ ప్రభుత్వం ఒక వైపు కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ, మరో వైపు సామాన్యులపై భారాలు మోపుతుందని విమర్శించారు. అసంఘటిత రంగం కార్మికులు, స్కీమ్ వర్కర్లకు కనీస వేతనాలు రూ.26వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం తేవాలని డిమాండ్ చేశారు. పరవాడలో ఈ నెల 18, 19 తేదీల్లో జరగనున్న సిఐటియు జిల్లా మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మండల కమిటీ ఎన్నిక

ఈ మహాసభలో సిఐటియు మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. మండల అధ్యక్ష, కార్యదర్శులుగా మళ్ల సత్యనారాయణ, పిఎన్వి.పరమేశ్వరరావు, కోశాధికారిగా జె.రమేష్, ఉపాధ్యక్షులుగా వారాది సత్యనారాయణ, గంట శ్రీరామ్, వై.యేసు రాజు, ఎన్.కాసులమ్మ, మజ్జి శంకర్రావు, సహాయ కార్యదర్శులుగా ఎన్ వరలక్ష్మి, ఎం సూర్య కళ, అజయ్, కనకాల రమణ, కాపుశెట్టి అప్పారావు, మరో 14 మంది కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

సిఐటియు మండల కమిటీ ఎన్నిక

కశింకోట : సిఐటియు కశింకోట మండల కమిటీ ఎన్నిక మంగళవారం జరిగింది. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎం.శ్రీదేవి, డి.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా టి.తనూజ, కె.భార్గవి, సహాయ కార్యదర్శులుగా కె.రమణమ్మ, జి.మంగ, కోశాధికారిగా కె.ఈశ్వరి, కమిటీ సభ్యులుగా కె.నూక రత్నం, బి.నూకరాజు, సరోజ, టి.శ్యామల, ఎ.కనక, పరమేశ్వరి, ఆర్.అమ్మాజీ, సాయిరాం, వి.బెన్నయ్య, దేవి, సూర్యలక్ష్మి, ఆర్.బలరాం ఎన్నికయ్యారు. ఆశ, అంగన్వాడీ, ఎండిఎం, ముఠా తదితర రంగాల కార్మికులు పాల్గొన్నారు.

చనిపోయిన చేపలను చూపుతున్న చౌడిపల్లి అప్పారావు

పరిశ్రమల వ్యర్థాలతో చేపలు మృత్యువాత

ప్రజాశక్తి-అచ్యుతాపురం

పరిశ్రమల నుండి విడుదల చేస్తున్న రసాయనిక, విష పదార్థాల వలన సముద్రంలో చేపలు చనిపోతున్నాయని మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చౌడిపల్లి అప్పారావు తెలిపారు. మండలంలోని ఏటిమొగ ద్వారా ప్రవహించే నీటిలో చనిపోయిన చేపలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయన వ్యర్థాల వల్ల మత్స్య సంపదపై ఆధారపడి జీవిస్తున్న వేలాదిమంది మత్స్యకారులకు జీవనోపాధి సమస్య ఏర్పడుతుందని తెలిపారు. రసాయనిక విష పదార్థాలను వదలొద్దని పలుమార్లు ప్రాధేయపడినా పరిశ్రమ వర్గాలు గాని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులుగాని పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రసాయనక విష పదార్థాలు విడుదలపై ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే మత్స్యకారులతో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

క్రిస్మస్ వేడుకలకు రూ.10 వేలు విరాళం

ప్రజాశక్తి- కె.కోటపాడు

మండలంలోని కొరువాడ గ్రామంలో కె.కోటపాడు మండల పాస్టర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఫ్యామిలీ క్రిస్మస్ వేడుకకు టిడిపి మాడుగుల నియోజకవర్గం నాయకులు పైలా ప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి పైలా ప్రసాదరావు రూ.10 వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఇమ్మానుయేల్ మినిస్ట్రీస్ డాక్టర్ బిషప్ కె.జీవన్‌రాయ్, సంఘ ప్రతినిధులు, ప్రసంగీకులు పైలా సేవలను ప్రశంసిస్తూ ఆయన్ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎం.రాజ్‌కుమార్, ఎస్.మోజెస్, కె.జీవన్ పాల్, కె.భాస్కర్ జోసఫ్, బి.జాన్ ప్రకాష్, గిరిధర్ ఎలియా, టి.యబ్బేజ్ తదితరులు పాల్గొన్నారు.

నేత్ర పరీక్షలు చేస్తున్న నిపుణులు

150 మందికి కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి- దేవరాపల్లి : మండల కేంద్రంలోని పైలా ప్రసాదరావు క్యాంపు కార్యాలయం ఆవరణలో పైలా యువసేన మండల అధ్యక్షుడు గట్రెడ్డి కొండలరావు (జికె) ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని టిడిపి నేత పైలా సన్యాసినాయుడు ప్రారంభించారు. విశాఖపట్నం ఎల్వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్య నిపుణులు 150 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వీరిలో 22 మందిని శస్త్ర చికిత్స నిమిత్తం ఎంపిక చేయగా, 30 మందికి కంటి అద్దాలకు రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి టీం కో-ఆర్డినేటర్ ఆర్.స్వాములు, ఆప్తామెటిక్ జి.అప్పలరాజు, సూర్య కుమారి, సోము దత్తు, ఫీల్డ్ ఆఫీసర్లు సంతోష్, గాంధీ, పైలా యువసేన సభ్యులు తేడా చిన్నారావు, అద్దేపల్లి వరహాలు, వారాది అప్పారావు, కన్నూరి నాయుడు పాల్గొన్నారు.

ఏకపాత్రాభినయంలో కాశీపురం విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి- దేవరాపల్లి : కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ, రాష్ట్ర విద్యా పరిశోధనా శిక్షణా మండలి ఆధ్వర్యాన భీమిలి ఉపాధ్యాయ శిక్షణా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి కళా ఉత్సవంలో ఏకపాత్రాభినయం పోటీల్లో మండలంలోని కాశీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి నంబారు హర్షవర్ధన్‌కు ద్వితీయ స్థానం లభించింది. ఉపాధ్యాయ శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్ మాణిక్యం నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ సుధాకర్ చేతుల మీదుగా హర్షవర్ధన్‌కు మెమెంటో, ప్రశంసాపత్రం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్‌కు ఎంఇఒ సిహెచ్.రవీంద్రబాబు, హెచ్ఎం ఎం.నాగమణి, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

విద్యార్థికి మెమొంటో ఇస్తున్న డైట్ ప్రిన్సిపల్ తదితరులు

విద్యాసంస్థల్లో విప్లవాత్మక మార్పులు

ఎపి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు చైర్మన్ రామ్‌కుమార్‌రెడ్డి

ప్లేస్‌మెంట్ సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను సత్కరిస్తున్న రామ్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-అనకాపల్లి

విద్యా సంస్థల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చేందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని ఎపి కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్ నేదురుమల్లి రామ్ కుమార్ అన్నారు. స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవంలో భాగంగా వైబ్రంట్ డైట్ 2022 రెండవ రోజు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు వాలంటీర్ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్ జనరల్ మేనేజర్ కెవి రావు మాట్లాడుతూ అన్ని రంగాలు ఇంజనీరింగ్ విద్యతో ముడిపడి ఉన్నందున ఇందులో రాణిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని తెలిపారు. టెక్ మహీంద్రా డెలివరీ హెడ్ రవిచంద్ర ఇంజనీరింగ్ విద్య ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ప్లేస్మెంట్ సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులకు, మెరిట్ విద్యార్థులకు సిల్వర్ మెడల్స్ అందించారు. అనంతరం ముఖ్య అతిథులను చైర్మన్ దాడి రత్నాకర్ సత్కరించారు. విద్యార్థుల నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొణతాల నీలిమ భాస్కరరావు, పీలా లక్ష్మి సౌజన్య రాంబాబు, ప్రిన్సిపల్ డాక్టర్ చెల్లా నరసింహం, వైస్ ప్రిన్సిపాల్ వైకుంఠ రావు, అడ్మినిస్ట్రేషన్ డీన్ డాక్టర్ కెవిఎస్ ఈశ్వరరావు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓట్లు నమోదులో

అవకతవకలపై న్యాయ విచారణకు వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి

డిఆర్‌ఒకు వినతిపత్రం ఇస్తున్న టిడిపి నాయకులు

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్లు నమోదులో చోటుచేసుకున్న అవకతవకలపై జుడిషియల్ ఎంక్వయిరీ వేయాలని కోరుతూ టిడిపి నాయకులు మంగళవారం జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు బుద్ద నాగజగదీశ్వరరావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ముసాయిదా ఓటర్ల జాబితాలో 15 వేలు అనర్హుల ఓట్లు నమోదు చేసినట్లు ఎన్నికల కమిషన్ గుర్తించిందని తెలిపారు. అధికార పార్టీ నాయకుల అండదండలతోనే ఈ అవకతవకలు జరిగాయన్నారు. దరఖాస్తులను రాజకీయ పార్టీల సమక్షంలో పరిశీలించి అనర్హత కలిగిన దరఖాస్తులను తిరస్కరించాలని డిమాండ్ చేశారు. దీనిపై డిఆర్ఓ స్పందిస్తూ ఎన్నికల కమిషన్ నుంచి ఇంతవరకు జరిగిన అవకతవకలపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని, తక్షణమే వాటిని సవరణ చేసి అసలైన ఓటర్ల జాబితాను ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి గాడు చిన్ని కుమారి లక్ష్మి, టిడిపి చోడవరం, మాడుగుల నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు బత్తుల తాతయ్యబాబు, పివిజి.కుమార్, ఆ పార్టీ నాయకులు రాజాన రమేష్, బిపిఎస్.నాయుడు, సూరే సతీష్, అక్కిరెడ్డి రమణ బాబు పాల్గొన్నారు.

ఘనంగా పడమటమ్మ పండగ

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని జమాదులపాలెం గ్రామంలో పడమటమ్మ అమ్మవారి పండగ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు ముత్యాల ఇండస్ట్రీస్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు తనయుడు ముత్యాల సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సంజయ్‌ను శాలువాతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. అనకాపల్లిలోని ఎంవిఆర్ స్వగృహంలో ఈ నెల 17న నిర్వహించనున్న శ్రీనివాస కళ్యాణానికి సంబంధించిన కరపత్రాలను ఈ సందర్భంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పరవాడ రాము, పరవాడ వరలక్ష్మి, మొల్లి శివ, మొల్లి రమణ, ఎంవిఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు. పరమటమ్మ అమ్మవారిని వైసిపి జిల్లా అధికారి ప్రతినిధి మళ్ల బుల్లిబాబు దర్శించుకొని పూజలు చేశారు.

బుచ్చయ్యపేట : మండలంలోని చిన్న భీమవరంలో మంగళవారం పడమటమ్మ అమ్మవారి పండుగ ఘనంగా జరిగింది. ఉదయం నుండి గ్రామస్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రతి ఇంటి నుండి ఘటాలను తీసుకెళ్లి పూజలు నిర్వహించారు. పండగ సందర్భంగా గ్రామంలో విద్యుత్ దీపాల అలంకరణలను చేపట్టారు.

అమ్మవారికి పూజలు చేస్తున్న ఎంవిఆర్ తనయుడు సంజయ్

మాట్లాడుతున్న ప్రమీల రాణి

ఓటరు జాబితాలో చేర్పులు, తొలగింపులపై సమావేశం

ప్రజాశక్తి - చోడవరం : ఓటరు జాబితాలో చేర్పులు, తొలగింపులపై చోడవరం నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రమీలగాంధీ ఆధ్వర్యాన మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓట్లు చేర్పులు, తొలగింపులకు సంబంధించిన ఫారం-6, ఫారం-7 ఫారాలను పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎస్‌డి.శ్యామ్‌సుందర్, పంచాయితీ విస్తరణాధికారి, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

బోగస్ ఓట్లపై ఎన్నికల అధికారి స్పందించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మూసాయిదా ఓటర్ల జాబితాలో చోటుచేసుకున్న అవకతవకలపై ఎన్నికల అధికారి స్పందించాలని సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో ఆరేళ్ల పనిచేయడంతో పాటు పిఎఫ్ పొంది ఉంటేనే ఓటు హక్కు అర్హత ఉంటుందని, అందుకు విరుద్ధంగా కేవలం డిగ్రీ సర్టిఫికెట్ ఉన్న ప్రైవేటు టీచర్లను ఓటర్లగా నమోదు చేయడంతో సరికాదని పేర్కొన్నారు.

ఘనంగా సోమాంబిక పండగ

కశింకోట : మండలంలోని తాళ్ళపాలెం జంక్షన్‌లో ఉన్న సోమాంబికా అమ్మవారి పండుగ మంగళవారం జరిగింది. వైసిపి నాయకులు చిన్ని రాజీవ్, విశ్రాంత ఉద్యోగి చిన్ని సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ పండగలో ఎంపిపి కలగా లక్ష్మి, జెడ్‌పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు, సర్పంచ్ కలగా గున్నయ్య నాయుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నీటిపల్లి లక్ష్మి, మాజీ సర్పంచ్ చిన్ని వల్లభ నారాయణరావు, చిన్ని త్రినాధ్‌రావు పాల్గొన్నారు.

డిపిఒ చొరవతో చెత్త తొలగింపు

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని తాళ్ళపాలెం జంక్షన్‌లో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. మంగళవారం సాయంత్రం జిల్లా పంచాయతీ అధికారి శిరీషారాణి ఈ మార్గంలో వెళ్తుండగా, అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలను పరిశీలించారు. దీంతో ఆమె పంచాయతీ అధికారులను రప్పించి కార్మికుల చేత చెత్తను తొలగింపు చర్యలు చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి వెంకట లక్ష్మి పారిశుధ్యంపై దృష్టి సాధించాలని సూచించారు.

తడిసిన వరికి జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి- సబ్బవరం : వర్షాలకు తడిసిన వరి చేనుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి పోతల సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఆయన తడిసిన వరి పనలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 52 మంది రైతులు సుమారు 72 ఎకరాల్లో మాండూస్ తుపానుకు ముందు వరి పంటను కోత కోయటంతో అది కొంతవరకు తడిసినట్లు పేర్కొన్నారు. తడిచిన వరిపనలపై లీటరు నీటికి 50 గ్రాములు ఉప్పును కలిపి కంకుల మీద పిచికారీ చేయాలని, దీనివల్ల గింజల నుంచి మొలక రాకుండా ఉండటమే కాకుండా రంగు మారకుండా ఉంటుందని తెలిపారు.

మృతుల కుటుంబాలకు బీమా చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి- దేవరాపల్లి : ఇటీవల కాలంలో మృతి చెందిన 10 మంది పాడి రైతుల కుటుంబాలకు విశాఖ డెయిరీ సుభీభవ పథకం కింద రూ.3.25 లక్షల బీమా చెక్కులను మంగళవారం మండలంలోని కలిగొట్ల గ్రామంలో పంపిణీ చేశారు. అలాగే రెండు పాడి గేదెలు మృతి చెందగా, బాధిత రైతులకు పశు బీమా పథకం ద్వారా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా విశాఖ డెయిరీ డైరెక్టర్ సుందరపు గంగాధర్ మాట్లాడుతూ విశాఖ డెయిరీకి పాలు పోస్తున్న రైతులకు రాయితీపై పశుదాన, ఏరువాక నగదు బదిలీ పథకం, బోనస్‌లు పాడి పశువులకు ఉచిత వైద్యం వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ గుల్లపల్లి రాము, సూపర్వైజర్ కృష్ణ, పాల సంఘం అధ్యక్షులు గొర్లెపోటు నరసింహమూర్తి, జి.వెంకటరావు, మాజీ ఎంపిటిసి జి.పెద్ద సిమ్మినాయుడు, దోగా నాయుడు, పాల సంఘం డైరెక్టర్లు పాల్గొన్నారు.

వైవి.సుబ్బారెడ్డి దృష్టికి నేవీ నిర్వాసితుల సమస్యలు

వైవి.సుబ్బారెడ్డికి సమస్యను వివరిస్తున్న ఎమ్మెల్యే కన్నబాబురాజు

ప్రజాశక్తి- రాంబిల్లి

నేవీ నిర్వాసితుల సమస్యలను టిటిడి చైర్మన్, వైసిపి ఆరు జిల్లాల ఇన్‌ఛార్జి వైవి.సుబ్బారెడ్డికి 9 నిర్వాసిత గ్రామాల పెద్దలు విన్నవించారు. మంగళవారం అనకాపల్లిలోని వైసిపి కార్యాలయానికి వెళ్లి వైవి.సుబ్బారెడ్డికి ఎలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు ఆధ్వర్యాన 9 గ్రామాల పెద్దలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాసిత నాయకులు మాట్లాడుతూ 44 రోజులుగా నేవీ మెయిన్ గేట్ వద్ద ఆందోళన చేస్తున్నా తమ సమస్యలను పరిష్కరించలేదని తెలిపారు. దీనికి స్పందించిన ఆయన నిర్వాసితుల సమస్యలపై ఢిల్లీలో డిఫెన్స్ మినిస్టర్‌తో తమ పార్టీ ఎంపీల ద్వారా మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. అలాగే ముఖ్యమంత్రి దృష్టికి కూడా ఈ సమస్యలను తీసుకెళ్తానని తెలిపారు.

44వ రోజుకు నిర్వాసితుల ఆందోళన

నేవీ మెయిన్ గేట్ ముందు ఎనిమిది గ్రామాల నేవీ నిర్వాసితులు చేపట్టిన ఆందోళన మంగళవారం నాటికి 44వ రోజుకు చేరింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఎన్ఎఒబి నిర్వాసిత కాలనీలో మౌలిక వసతులు

జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి

నిర్వాసిత కాలనీలో పర్యటిస్తున్న జెసి కల్పనాకుమారి

ప్రజాశక్తి-రాంబిల్లి

రాంబిల్లి మండలం ఎం.చింతువ వద్ద ఏర్పాటు చేసిన ఎన్ఎఒబి నిర్వాసిత కాలనీలో అన్ని మౌలిక వసతులు కల్పించి మరింత అభివృద్ధి చేస్తామని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి తెలిపారు. మంగళవారం ఆమె వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి కాలనీని సందర్శించారు. గ్రామం మొత్తం తిరిగి పరిశీలించారు. స్థానిక మహిళలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా జెసి మాట్లాడుతూ గ్రామాన్ని దత్తత తీసుకోనున్నట్లు తెలిపారు. రోడ్లు, విద్యుత్తు, తాగునీరు, విద్య, వైద్యం, తదితర రంగాలలో అవసరమైన చర్యలు చేపడతామన్నారు. స్థానికులు చెప్పిన విషయాలపై స్పందిస్తూ చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా అధికారులను అక్కడికక్కడే ఆదేశించారు. ఈ పర్యటనలో ఎస్‌డిసి అనిత, ఆర్‌డిఓ చిన్ని కృష్ణ, డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ హేమంత్, మత్స్య శాఖ జెడి లక్ష్మణరావు, విద్యాశాఖ, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్ తదితర శాఖల జిల్లా అధికారులు, తహశీల్దారు భాగ్యవతి తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ ఎన్నికలు

ప్రజాశక్తి-కె.కోటపాడు

ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ కె.కోటపాడు తాలూకా యూనిట్ ఎన్నికలు మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సమావేశ మందిరంలో ఏకగ్రీవంగా జరిగాయి. ఎపిఎన్‌జిఒ తాలూకా యూనిట్ అధ్యక్షుడిగా జవ్వాది సన్యాసిరావు, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా గౌరీపతిరావు, కార్యదర్శిగా కెవి.రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా రమాదేవి, తరంగిణి, విజయలక్ష్మి, సంయుక్త కార్యదర్శులుగా ముంతాజ్ బేగం, కెవి నాగమణి, శంకర్రావు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా సిహెచ్.ప్రభాకర్, ఉమా శ్రీనివాస్ వ్యవహరించారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ నాయకులు

అమరవీరులకు ఎంపీ సత్యవతి నివాళి

ప్రజాశక్తి-అనకాపల్లి : 2001లో పార్లమెంట్‌పై జరిగిన ఉగ్రవాదుల దాడిలో అమరులైన సైనికులకు అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బివి.సత్యవతి మంగళవారం నివాళులర్పించారు. వారి త్యాగానికి ప్రతీగా నిర్మించిన స్థూపం వద్ద ఆమె పుష్పాంజలి ఘటించారు. దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన వీర సైనికులు దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. సందర్భంగా పీలా మాట్లాడుతూ మంత్రి చేతకానితనం వల్ల 1800 మంది రోడ్డున పడుతున్నారన్నారు. ఆ గృహాల జోలికొస్తే తరిమికొడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో 80వ వార్డు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'టిడ్కో ఇళ్లను కాజేస్తున్న మంత్రి అమర్‌నాథ్'

ప్రజాశక్తి-అనకాపల్లి : టిడ్కో గృహాలను రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్ కాజేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ విమర్శించారు. పట్టణంలోని 80వ వార్డు గవరపాలెం నూకాంబిక అమ్మవారి ఆలయ పరిసరాలు, విల్లూరి వారి వీధి, ఎస్సీ కాలనీ, రజకుల కాలనీ తదితర ప్రాంతాల్లో టిడిపి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు బిఎస్ఎంకె జోగినాయుడు ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి- దేవరాపల్లి : మండల కేంద్రంలోని పిఎసిఎస్ వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కిలపర్తి భాస్కరరావు, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ వరదపురెడ్డి సింహాచలం నాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు దాసరి గోపి, డైరెక్టర్ చల్లా తాతయ్యలు, కార్యదర్శి కనకరాజు, వార్డు సభ్యులు దీవి శంకర్, ఈశ్వరరావు, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

రంగురాళ్ల క్వారీలపై నిఘా

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని ఆరిలోవ అటవీ ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండా రంగురాళ్ల తవ్వకాలు నిర్వహించిన విషయం విధితమే. తవ్వకాలు జరుపుతుండగా ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందడంతో దాడులు నిర్వహించారు. తవ్వకందారులు పరారయ్యారు. ఈ నేపథ్యంలో అటవీశాఖ అధికారులు రంగురాళ్ల తవ్వకాలపై నిఘా పెట్టారు. ఈ మేరకు డిఎఫ్ఒ రాజారావు రంగురాళ్ల తవ్వకం ప్రాంతాన్ని సందర్శించారు. రంగురాళ్ల తవ్వకాలు జరగకుండా ఆ ప్రాంతంలో 144 సెక్షన్ అమలు చేశారు. 24 గంటలు ఫారెస్ట్ సిబ్బందిని ఏర్పాటు చేశారు.

చిన్నయ్యపాలెంలో పులి సంచారం ?

ప్రజాశక్తి-గొలుగొండ :మండలంలోని చిన్నయ్యపాలెం గ్రామం సమీపంలో మంగళవారం పులితో పాటు పిల్ల సంచరించాయని గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి అత్యంత సమీపంలోనే పులి, పిల్లతో పాటు వెళ్లడం స్థానికంగా ఒక మహిళ చూసి గ్రామస్తులకు సమాచారం అందించింది. తాండవ రిజర్వాయర్ వైపు వెళ్లిందని ప్రజలు చెబుతున్నారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు భయాందోళనకు చెందుతున్నారు. ఈ సమాచారంపై అప్రమత్తం అయిన సర్పంచ్ సింగంపల్లి రాజేశ్వరి గ్రామంలో దండోరా వేయించారు. పులి తిరుగుతుందన్న వదంతులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు నుంచి స్పష్టమైన సమాచారం వచ్చే వరకు ఒంటరిగా బయట తిరగరాదన్నారు.

నేడు మండల సమావేశం

ప్రజాశక్తి-మాకవరపాలెం:మండల సర్వసభ్య సమావేశం ఈనెల 15వ నిర్వహిస్తామని ఎంపీడీవో అరుణశ్రీ తెలిపారు. మండలంలోని గ్రామాల్లో సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి అధికారులు హాజరు కావాలని ఆమె కోరారు.

కరాటేలో సెయింట్ జాన్స్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కశింకోట : సెల్ఫ్ డిఫెన్స్ మార్షల్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 11 న జరిగిన రాష్ట్ర ఇంటర్నేషనల్ ఆర్ట్ నిర్వహించిన కరాటే పోటీల్లో స్థానిక సెయింట్ జాన్స్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ పాఠశాలకు చెందిన బి.చేతన్, చిది విలాస్, జి.బాలాజీ, కార్తికేయ, సాహ్నక, నవదీప్, నివేద స్వర్ణ పతకాలు సాధించారు. వీరిని పాఠశాలలో మంగళవారం ప్రిన్సిపాల్ వి.మహేష్, కరాటే కోచ్ సిహెచ్ సూరి అప్పారావు అభినందించారు.

వాడ్రాపల్లిలో 'ఫ్యామిలీ ఫిజిషియన్'

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : మండలంలోని వాడ్రాపల్లి గ్రామంలో మంగళవారం ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నూకరాజు మాట్లాడుతూ ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. 16 రకాల టెస్టులు, 62 రకాల మందులు రోగులకు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సబ్బం, ఏఎన్ఎం మంగ, స్టాఫ్ నర్స్ భవాని, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సిసి డ్రెయినేజీ నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి-అనకాపల్లి : మండలంలోని తుమ్మపాల మేజర్ పంచాయతీ రాజుల వీధిలో రూ.3.50 లక్షలతో చేపట్టే సిసి డ్రైనేజీ నిర్మాణానికి మంగళవారం సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, అన్నపూర్ణ బ్యాంక్ చైర్మన్ పిడి గాంధీ, వైస్ ఎంపీపీ విల్లూరి సూర్యకుమారి చంద్రశేఖర్, ఎంపీటీసీ సభ్యులు పంచదారల కన్నారావు, పస్పేర వెంకటలక్ష్మి, బిఎస్ఎన్ఎల్ అడ్వైజరీ కమిటీ మెంబర్ పీల విశ్వేశ్వరరావు, ఉపసర్పంచ్ మొగసాల లక్ష్మి వెంకట్ పాల్గొన్నారు.

బహుజన కళామండలి

రాష్ట్ర ఉపాధ్యక్షునిగా కాటపల్లి

ప్రజాశక్తి- దేవరాపల్లి : ఆంధ్రప్రదేశ్ బహుజన కళామండలి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా దేవరాపల్లికి చెందిన కాటపల్లి అప్పారావు ఎన్నికయ్యారు. ఇటీవల విజయవాడలో జరిగిన 25వ రాష్ట్ర మహాసభలో నూతన కార్యవర్గం ఎన్నికైనట్లు అప్పారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

గ్రామాల్లో 'గడపగడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మండలంలోని రావిపాలెం, నెట్టివానిపాలెం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబు రాజు చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాలను సందర్శించి, మధ్యాహ్న భోజనంలో ఏమి పెడుతున్నారో అడిగి తెలుసుకున్నారు. నెట్టివానిపాలెం గ్రామంలో గ్రామానికి వెళ్లే రహదారికి నిధులు మంజూరు చేయాలని స్థానికులు కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ యు.సుకుమార్ వర్మ, జడ్పిటిసి సభ్యులు లాలం రాంబాబు, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎప్పై సన్యాసినాయుడు, ఎంపీడీవో విజయలక్ష్మి, వైసీపీ నాయకుడు కోన బుజ్జి, నర్మాల కుమార్, సర్పంచులు ఎంపీటీసీ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

ప్రజాశక్తి-నక్కపల్లి:విద్యార్థుల్లో దాగివున్న సృజనా త్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫేర్ ఎంతగానో దోహద పడుతుందని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సైన్స్ ఫేర్‌ను ఆయన ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ నమూనాలను పరిశీలించి, వాటి పనితీరును అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు తయారు చేసిన వైజ్ఞానిక నమూనాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓ డివిడి ప్రసాద్, హెచ్‌ఎం రాణి లలిత, పిడి కుందూరు రాజు, పలువురు ఉపాధ్యాయులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

కోటవురట్ల: మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను జడ్పిటిసి ఉమాదేవి పరిశీలించారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ ప్రాజెక్టులను పరిశీలించిన ఉమాదేవి మాట్లాడుతూ, నిశితంగా పరిశీస్తే మేధో శక్తిని పెంపొందించుకోవచ్చని అన్నారు.మండల విద్యాశాఖ అధికారి అప్పారావు, ఎంపిటిసి సభ్యులు పుట్రేవు సూర్యారావు, సర్పంచ్ అనిల్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యస్.రాయవరం: విద్యార్థుల్లో విద్యాప్రమాణాల మెరుగుదల స్పష్టంగా కనిపిస్తుందని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. కొరుప్రోలు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఫేర్‌ను ప్రారంభించారు. సరస్వతి, గాంధీ విగ్రహాలకు ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ నమూనాలను పరిశీలించి, వాటి పనితీరును అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ పోలవరపు లోవలక్ష్మి, కోఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షుడు చేకూరి రామురాజు, గ్రామ ఉపసర్పంచ్ కొరపాటి గోపాలం, మండల విద్యాశాఖాధికారి మూర్తి, పాఠశాల ఇంఛార్జ్

నర్సీపట్నంలో నమూనాలు పరిశీలిస్తున్న ఆదిలక్ష్మి

ప్రధానోపాధ్యాయుడు సూర్యనారాయణ పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్:స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన అబ్బుర పరిచింది. మున్సిపల్ చైర్ పర్సన్ జి.ఆదిలక్ష్మి ఈ కార్యక్రమాన్ని ఆదిలక్ష్మి ప్రారంభించారు. ముందుగా అబ్దుల్ కలాం, సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,విద్యార్థులకు శాస్త్ర, సాంకేతిక పరి జ్ఞానం విస్తతంగా అందుబాటులో ఉందని, దీనిని వినియోగించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాఠశాలలను అన్ని విధాలుగా రూపురేఖలు మారుస్తున్నారన్నారు.పాత రోజుల్లో చదువుకునే వారికి సాంకేతికత ఇంతగా అందుబాటులో ఉండేది కాదన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ప్రసాద్, చోటి, ఏకా శివ పాల్గొన్నారు.

చోడవరం : స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మండలస్థాయి విజ్ఞానిక ప్రదర్శనను పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్‌ఎం డి.వసంత ప్రారంభించారు. మండలంలోని 12 ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు తమ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ప్రదర్శనలో 5 విభాగాల్లో పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రాజెక్ట్‌లను జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా ఎల్.శ్రీనివాస్, కె.రమణబాబు వసంత వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని సిఆర్‌పికెవిఎం. నాయుడు, అమ్మాజీ, రత్నమాల, సూర్యకుమారి కళ్యాణి పర్యవేక్షించారు.

దేవరాపల్లి : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఇఒ సిహెచ్.రవీంద్రబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు ఆరోగ్యం, పరిశుభ్రత, గణిత శాస్త్ర నమూనాలు, పర్యావరణ సహిత ప్రదర్శనలు, పర్యావరణంలో మార్పులు, సాఫ్ట్వేర్ తదితర విభాగాల్లో ప్రాజెక్టులు ప్రదర్శించారు. సాఫ్ట్ వేర్ విభాగంలో దేవరాపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు ఎంపికైనట్లు ఇన్‌ఛార్జి హెచ్‌ఎం ఎం.పాండురంగారావు తెలిపారు.

వడ్డాది : ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయాలని జడ్పిటిసి దొండా రాంబాబు సూచించారు. వడ్డాది హైస్కూల్లో మండల స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శనలో వివిధ పాఠశాల విద్యార్థులు రూపొందించిన నమూనాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంద్రశేఖర్, హెచ్‌ఎం పివి శేషుబాబు, కేజీబీవీ ఎస్ఓ కోసూరి అన్నపూర్ణ, కొలిమెల అచ్చం నాయుడు, వైస్ ఎంపీపీ దొండా నారాయణమూర్తి ఎంపీపీ దాకావరపు నాగేశ్వరి దేవి పాల్గొన్నారు.

సబ్బవరం : మండల స్థాయి సైన్స్ ఫెయిర్ ఆరిపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఇఒ ఎస్.అప్పలరాజు ఆధ్వర్యాన జరిగింది. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ తుంపాల అప్పారావు, ఎంపిపి బోకం సూర్య కుమారి రాసునాయుడు, ఎంపిడిఒ బి. రమేష్ నాయుడు హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి శరగడం యూన్సీ లక్ష్మీ రాణి, సర్పంచ్, విద్యా కమిటీ చైర్మన్. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తరలి వెళ్తున్న కంటి రోగులు

కంటి శస్త్ర చికిత్సకు 25 మంది తరలింపు

ప్రజాశక్తి-నక్కపల్లి:వైయస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా నక్కపల్లి సిహెచ్‌సిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కంటి శస్త్ర చికిత్సా శిబిరం నుండి 25 మంది వృద్ధులను కంటి ఆపరేషన్లకు విశాఖపట్నం ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాలకు తరలించారు. మంగళవారం నియోజకవర్గ కంటి వెలుగు అప్తాల్మిక్ ఆఫీసర్ మజ్జి గణపతిరావు ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంప్‌లో సుమారు 55 మందికి నేత్ర పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ జనార్దన్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, నక్కపల్లి సిహెచ్‌సి నుండి ప్రతీ నెలా సుమారు 50 మందిని శస్త్రచికిత్సకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజన్ సెంటర్ సిబ్బంది కన్నూరి చంటి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న చైర్‌పర్సన్

తరగతి గదుల పనులపై సమీక్ష

ప్రజాశక్తి-గొలుగొండ:స్థానిక డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో చైర్ పర్సన్ ఉషారాణి, కన్వీనర్ ప్రిన్సిపాల్ రామకృష్ణ నేతృత్వంలో మంగళవారం ఎస్ఎంసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీటీసీ చిట్ల చలపతిరావు, జె.అప్పారావు, టి.సత్యనారాయణ, జె.సత్యవతి పాల్గొన్నారు. వసతి, భోజనాలు, క్రమ శిక్షణపై చర్చించారు. పాఠశాలకు నా బోర్డు నిధులు కోటి 11 లక్షలతో నాలుగు తరగతి గదులు మంజూరయ్యాయని, ఆ పనులపై సమీక్షించారు. జాతీయస్థాయిలో చిత్రలేఖన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ రామకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ కెవి.రమణ, హైజక్, సుధాకర్, వెంకటరావు. కాంతారావులు మెడల్స్, సర్టిఫికెట్ అందజేశారు.

విత్తనాలు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

వేరుశనగ విత్తనాల పంపిణీ

ప్రజాశక్తి-చీడికాడ:మండలంలోని తురువోలు గ్రామ రైతు భరోసా కేంద్రంలో మంగళవారం ఎంపీపీ కురచా జయమ్మ నారాయణమూర్తి, జడ్పిటిసి ల్యాలం శారద వరలక్ష్మి జానకిరామ్‌ల చేతుల మీదుగా సబ్సిడీపై రైతులకు వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులు పండించిన ధాన్యంను దళారీలకు అమ్మి మోసపోవద్దని, రైతు భరోసా కేంద్రాల్లో కొనుగోలు చేస్తారని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, ధాన్యంలో తేమశాతం తక్కువగా ఉండేటట్టు, రాళ్లు చెత్తా చెదారాలు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బిళ్ళ కోటేశ్వరరావు, సచివాలయం సిబ్బంది గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి -మాకవరపాలెం: ప్రజా సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. మంగళవారం మామిడిపాలెం, పాతలూరు, అడిగర్ల పాలెంలో గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. పథకాలు రానివారు ఎవరైనా ఉంటే స్థానిక సచివాలయంలో దరఖాస్తు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు వాసు, సర్పంచ్ బి.రమణ, ఎంపీటీసీ సత్యవతి పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళిక

శిక్షణకు హాజరైన సర్పంచులు, సచివాలయ సిబ్బంది

ప్రజాశక్తి కోటవురట్ల: గ్రామీణ అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా అడుగులు వేయాలని ఎంపీడీఓ చంద్రశేఖర్ సూచించారు. మండల కేంద్రంలో మంగళవారం పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందుకు సంబంధించి పలు అంశాల పట్ల అధికారులకు, నాయకులకు అవగాహన కల్పించారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆదాయ వనరుల పట్ల దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

చీడికాడ: గ్రామాల అభివద్ధికి ప్రణాళికలు ఉపయోగపడతాయని ఎంపీపీ కురచా జయమ్మ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ అభివృద్ధి ప్రణాళికపై రెండు రోజుల శిక్షణ తరగతులు మంగళవారం ముగిశాయి. ఈ సమావేశంలో పాల్గొన్న ఎంపిపి జయమ్మ, జడ్పిటిసి శారద వరలక్ష్మి మాట్లాడుతూ, గ్రామాలను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శి సంఘం అధ్యక్షుడు పట్నాల గోపి మాట్లాడుతూ గ్రామాలలో సర్పంచ్లను, పెద్దలను, ప్రజలను భాగస్వామ్యులు చేసి గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక లను ఏర్పాటు చేసుకుని నిధులను ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయ ప్రకాష్‌రావు, మండల పంచాయతీ విస్తరణ అధికారి కామేశ్వరరావు, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బ్యాంకు రుణాలపై అవగాహన

ప్రజాశక్తి-నక్కపల్లి:గ్రామీణ స్థాయిలో కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడం, పలు వ్యాపారాలు, శిక్షణలు పొందిన స్వయం సహాయక సంఘాల ప్రతినిధుల ఆర్థిక స్వావలంబనకు అవసరమైన రుణాలను బ్యాంకర్లు ఇవ్వాలని, బ్యాంకులు అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించాలని లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ సత్యనారాయణ అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం బ్యాంకు రుణాలపై బ్యాంకు అధికారులు, వెలుగు, వ్యవసాయశాఖ ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులతో ఎంపీడీవో డి.సీతారామరాజు ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. మండల స్థాయిలో ప్రతీ మూడు నెలలకు జేఎంఎల్బీసీ సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. నాబార్డు డీడీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ, హౌసింగ్ రుణాలను ఎలా పొందవచ్చునో వివరించారు. రుణాలు సకాలంలో చెల్లించేవారిని బ్యాంకర్లు ప్రోత్సహించాలని సూచించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన పూత రేకులు, సున్నుండలు, పలు రకాల పొడర్లను, అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ మేనేజర్ బాలరాజు, వెలుగు అధికారి సత్యనారాయణ, సీఈవో అప్పారావు, ఎంఎస్ఎం ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న లీడ్ బ్యాంకు మేనేజర్

మాట్లాడుతున్న స్కిల్ డెవలప్ మెంట్ కోఆర్డినేటర్

నిరుద్యోగులకు ఉపాధి శిక్షణ

ప్రజాశక్తి-నక్కపల్లి:నిరుద్యోగులకు ఉపాధి కల్పించ డానికి శిక్షణ ఇవ్వనున్నట్లు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కోఆర్డినేటర్ నరేంద్ర అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఈఓపిఆర్‌డి వెంకట నారాయణ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉపాధి శిక్షణపై పంచాయతీ కార్యదర్శిలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో 18 నుండి 30 సంవత్సరాల నిరుద్యోగులకు కంప్యూటర్స్, ఎలక్ట్రానిక్స్ వంటి వాటిపై మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎలమంచిలి లేదా పాయకరావు పేటలో శిక్షణ ఇస్తామని, శిక్షణ పూర్తయిన అనంతరం ఉపాధి అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు.

ప్రభుత్వమే పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

- సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జగనన్న కాలనీల్లో పేదలకు ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేయడం తగదని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు అన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం కలెక్టర్ ఎ.మల్లికార్జునకు లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఇళ్ల పథకంలో ఒక సెంటు భూమి పట్టా పొందిన వారికి ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ఇంటి నిర్మాణానికి అయ్యే ఖర్చును పూర్తిగా ప్రభుత్వమే భరించాలని కోరారు. ప్రతి లబ్ధిదారుడూ రూ.35 వేలును తన వాటాగా చెల్లించాలని, ఒక వేళ డ్వాక్రా గ్రూపులో సభ్యులైతే రుణం తీసుకొని చెల్లించాలని పేదలపై ఒత్తిడి తేవడాన్ని సిపిఎం వ్యతిరేకిస్తోందన్నారు. జగనన్న కాలనీల్లో ఇల్లు నిర్మాణం వెంటనే చేపట్టకపోతే ఆ స్థలాలను రద్దు చేస్తామని బెదిరించడం అన్యాయమన్నారు. పేదలు లక్షల రూపాయలు చెల్లించి ఇల్లు నిర్మించుకోలేరని, ఈ నేపథ్యంలో ఇంటి నిర్మాణానికి అయ్యే ఖర్చు మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని కోరారు. పేదలను భయపెట్టే చర్యలను విడనాడాలన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న శ్రావణ్‌కుమార్

వైద్యులు అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి-నక్కపల్లి: ఆసుపత్రిలో వైద్యులు అన్ని సమయాల్లోనూ అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని డిసిహెచ్ శ్రావణ్ కుమార్ సూచించారు. నక్కపల్లి సిహెచ్‌సిని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వార్డులను పరిశీలించి చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు. అనంతరం వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు బయటి మందులు, టెస్టులు రాయకూడదని వైద్యులకు సూచించారు. కాల వ్యవధి ముగిసే మందులను ముందుగానే గుర్తించాలని, ఇవి వృధా కాకుండా చూడాలన్నారు. రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రి ఎప్పుడు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని సూచించారు. అనంతరం 50 పడకల ఆసుపత్రికి సంబంధించి చేపడుతున్న భవన నిర్మాణం పనులను పరిశీలించారు. ఆయన వెంట ఆసుపత్రి సూపర్డెంట్ జనార్ధన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇఒపిఆర్‌డి

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి -నక్కపల్లి: గ్రామాల్లో పారుశుధ్యంపై ప్రత్యేక దృష్టి సాధించాలని ఈఓపిఆర్‌డి పి. వెంకటనారాయణ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాలు పడుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతాయని, ముందస్తు చర్యల్లో భాగంగా శానిటేషన్ చేయించాలన్నారు. మురుగు కాలువల్లో నీరు నిలువ లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎక్కడపడితే అక్కడ చెత్తా చెదారం లేకుండా పారిశుధ్య కార్మికులతో ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయించాలన్నారు. దోమలు వ్యాపించకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఇండ్ల వద్ద మురుగునీరు నిల్వ లేకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. మార్చి 31 నాటికి 100 శాతం ఇంటి పన్ను వసూలు అయ్యే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చెత్త, యూజర్ ఛార్జీల వసూలు నుంచి..

సచివాలయ కార్యదర్శులను మినహాయించాలి

- సిపిఎం ఫ్లోర్ లీడర్ డాక్టర్ బి.గంగారావు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : చెత్త, యూజర్ ఛార్జీల వసూలు నుంచి సచివాలయ కార్యదర్శులను మినహాయించాలని సిపిఎం ఫ్లోర్ లీడర్, జివిఎంసి 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు కోరారు. ఈ మేరకు జివిఎంసి కమిషనర్‌కు ఆయన మంగళవారం లేఖ రాశారు. అధికారుల ఒత్తిడికి గురై చనిపోయిన సచివాలయ కార్యదర్శి బి.చంద్రమోహన్ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. చెత్త, యూజర్ ఛార్జీలు తప్పని సరిగా వసూలు చేయాలని, రోజువారి టార్గెట్‌లు ఇచ్చి సచివాలయ కార్యదర్శులపై జివిఎంసి అధికారులు ఒత్తిడి చేయడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందన్నారు. అధికారుల ఒత్తిడికి గురై విశాఖ నగరంలోని సచివాలయ కార్యదర్శి బి.చద్రమోహన్ ఇటీవల మృతిచెందిన విషయాన్ని గుర్తు చేశారు. జివిఎంసి అధికారుల బలవంతపు చర్యలను తాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నానన్నారు. తక్షణం సచివాలయ కార్యదర్శులపై పనిభారాన్ని తగ్గించాలని, వేధింపులు ఆపాలని కోరారు. జివిఎంసి అధికారుల ఒత్తిడి వల్ల జోన్ 4లోని శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీ బాకూరి చంద్రమోహన్ ఈ నెల 7న మృతిచెందిన విషయం విశాఖ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఆయన కుటుంబానికి రూ.50 లక్షలు నష్ట పరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. జివిఎంసి చెత్త యూజర్ ఛార్జీలు చెల్లింపునకు వ్యతిరేకంగా ప్రజలు, పౌర సంఘాలు, నివాస అసోసియేషన్లు ఉద్యమం చేస్తున్నాయని, చెత్తపై యూజర్ ఛార్జీల వసూళ్లపై తాను హైకోర్టులో కేసు కూడా వేశానని తెలిపారు. అయినప్పటికీ సచివాలయ కార్యదర్శులపై ఒత్తిడి తెచ్చి ప్రజలపైకి ఉసిగొల్పడం అన్యాయమన్నారు. ప్రజల నుంచి వస్తున్న నిరసనను అర్థం చేసుకొని చెత్త యూజర్ ఛార్జీలు రద్దు చేయాలని కోరారు. సచివాలయ కార్యదర్శులపై వేధింపులను తక్షణం ఆపాలన్నారు. చంద్రమోహన్ మరణానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

చంద్రమోహన్ కుటుంబాన్ని ఆదుకోవాలి : సిఐటియు

కలెక్టరేట్ : చెత్త యూజర్ ఛార్జీలు తప్పని సరిగా వసూలు చేయాలని రోజువారీ టార్గెట్లు విధించి సచివాలయ కార్యదర్శులపై జివిఎంసి అధికారులు, వైసిపి ప్రభుత్వం ఒత్తిడి చేయడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని సిఐటియు విశాఖ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెఎం.శ్రీనివాస్, ఆర్‌కెఎస్‌వి.కుమార్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. అధికారుల ఒత్తిడి కారణంగా సచివాలయ కార్యదర్శి బి.చంద్రమోహన్ మరణించాడని పేర్కొన్నారు. ఈ బలవంతపు చర్యలను తమ సంఘం ఖండిస్తోందన్నారు. ద్రమోహన్ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరారు.

రైతులను తక్షణమే ఆదుకోవాలి

ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు

ప్రజాశక్తి -యస్.రాయవరం: మాండూస్ తుఫాన్ కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. మండలంలోని గుడివాడ రెవెన్యూ పరిధిలోని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.సత్యనారాయణతో కలిసి నీటి మునిగిన వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎం.అప్పలరాజు మాట్లాడుతూ, వెంటనే నష్టపోయిన పంటలను వ్యవసాయ శాఖ, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కోసిన వరి పంట నష్టపోయిన దానికి నష్టపరిహారం చెల్లించబడదని జిల్లా వ్యవసాయశాఖ అధికారులు ప్రకటించడం రైతులను మరింత ఆందోళనకు గురి చేస్తోందని తెలిపారు. పంట ఏ స్థాయిలో నష్టం జరిగినా రైతులు నష్టపోయినట్టేనని తెలిపారు. ఏ మాత్రం శాస్త్రీయతలేని పద్ధతులను వ్యవసాయశాఖ అధికారులు పరిగణనలోకి తీసుకుని రైతులకు నష్టపరిహారం ఎగ్గొట్టే విధంగా చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా వ్యవసాయ, రెవెన్యూ అధికారులు పంటల నష్టాన్ని పరిశీలించడానికి క్షేత్రస్థాయికి వెళ్లాలని సూచించారు. గుడివాడ రెవెన్యూ పరిధిలోని పంటలు పరిశీలించారు.అప్పు లు చేసి పెట్టుబడి పెట్టామని రైతులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో మామిడి నానాజీ, మైలపల్లి లోవరాజు, పిక్కి రాజు, కోడా అప్పలరాజు, కోడా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తుపానుకు దెబ్బతిన్న వరి పైరును చూపుతున్న అప్పలరాజు, తదితరులు

అవార్డు అందుకుంటున్న క్లబ్ ప్రతినిధులు

వాసవి క్లబ్‌కు అంతర్జాతీయ అవార్డు

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: స్థానిక వాసవి క్లబ్‌కు అంతర్జాతీయ స్థాయి బెస్ట్ క్లబ్ అవార్డు లభించింది. ఈనెల 10, 11 తేదీల్లో హైదరాబాదులో జరిగిన అంతర్జాతీయ వాసవి క్లబ్ సమ్మేళనంలో ఈ గౌరవం క్లబ్బుకు దక్కింది. ఈ సందర్భంగా అంతర్జాతీయ వాసవి క్లబ్ అధ్యక్షులు సుదర్శన్ చేతుల మీదుగా ఈ అవార్డును పొందారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ హరి కిరణ్, కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో నర్సీపట్నం వాసవి క్లబ్‌కు ఉత్తమ క్లబ్ అవార్డ్ లభించిందన్నారు. 2022 సంవత్సరంలో 40 సేవా కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. వికలాంగులకు స్కూల్ కిట్స్, పేదలకు సేవలు అందజేసినందుకు ఉత్తమ క్లబ్ అవార్డ్ లభించిందని తెలిపారు.క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ హరికిరణ్, సెక్రెటరీ రమేష్, ట్రెజరర్ గుప్త ఈ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎక్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సిఎస్ కుమార్, జిల్లా గవర్నర్ శ్రీనాదు శ్రీను, రీజనల్ చైర్పర్సన్ దేవత అరుణ, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

కొత్తకోట రోడ్డు విస్తరణపై కలెక్టర్‌కు వినతి

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి -కొత్తకోట: రావికమతం మండలం మేజర్ పంచాయతీ కొత్తకోటలో రహదారి విస్తరణకు ప్రభుత్వ నిబంధనలు సడలించి, విస్తరణ పనులు వేగవంతం అయ్యేలా చర్యలు చేపట్టాలని కోరుతూ జిల్లా కలెక్టర్ రవి పఠాన్ శెట్టికి కొత్తకోట గ్రామ సర్పంచ్ కోన లోవరాజు, ఉప సర్పంచ్ పందల దేవా తదితరులు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు మంగళవారం రావికమతం మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. గ్రామంలో రహదారి విస్తరణతో గృహ యజమానులకు భారీ నష్టం జరుగుతుందని, ప్రభుత్వ నిబంధనలను సడలించాలని కోరారు. గ్రామంలో సుమారు రూ. 7 కోట్ల నిధులతో చేపట్టిన జల జీవన్ మిషన్ తాగు నీటి పథకంలో భాగంగా రక్షిత తాగునీటి పథకం, మరో రెండు భారీ ట్యాంకర్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.అందుకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేసేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని కోరారు.గ్రామంలో పశు వైద్యశాలలో వైద్యాధికారితో పాటు తగు సిబ్బందిని తక్షణమే నియామకాలు చేపట్టాలన్నారు. స్పందించిన కలెక్టర్ రవి పఠాన్ శెట్టి మాట్లాడుతూ ఆర్అండ్‌బి అధికారులతో చర్చిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహేశ్వరరావు, ఎంపిడిఓ వెంకన్న బాబు, పిఆర్ డిఇ ప్రసాద్ పాల్గొన్నారు.

సచివాలయం, పాఠశాలల తనిఖీ

రావికమతం : మండలంలో చినపాచీల సచివాలయాన్ని అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి సుభాష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ పరిధిలో సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రం, ఎంపీపీ స్కూలు, జడ్పీ హైస్కూలు, రైతు భరోసా కేంద్రాలను సందర్శించారు. తోడు పథకం ఇవ్వలేదని గ్రామస్తులు వినతిపత్రాన్ని అందజేశారు. లేఔట్ లో ఇల్లులు ఇంతవరకు ఎందుకు ప్రారంభించలేదని గృహ నిర్మాణ శాఖ ఏఈ రామచంద్రరావును కలెక్టర్ ఆరా తీశారు. తక్షణమే రెండు రోజుల్లో పనులను ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని ఏఈ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకన్నబాబు సర్పంచ్ కోమటి శంకర్రావు పాల్గొన్నారు.

ఎంపికైన విదార్థులు

కరాటే పోటీలకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: ఉత్తరప్రదేశ్‌లో ఈనెల 16, 17, 18 తేదీల్లో జరిగే అండర్ 17 ఆలిండియా ఛాంపియన్షిప్ పోటీలకు ఆర్.హేమంత్, కె.పద్మ, పూర్ణిమ, ప్రేమ్ కుమార్, మనోజ్, శోభన్, మోక్షిత్ పాల్గొంటున్నట్లు నింజాస్ అకాడమీ చైర్మన్ వెలగా నారాయణరావు తెలిపారు. ఈ పోటీలకు దేశంలో 24 రాష్ట్రాల నుండి విద్యార్థులు పాల్గొంటారన్నారు. మార్షల్ ఆర్ట్స్ కోచ్ కిషోర్, ఆర్.చిన్ని వీరికి శుభాకాంక్షలు తెలిపారు.